




# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం

బుధవారం 19 నవంబర్ 2025


# ప్రణాళికాబద్ధ సన్నద్ధతతో మెరుగైన ఫలితాలు....

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

-ప్రాక్టీస్ పరీక్షలు అధికంగా రాయడం వల్ల ఒత్తిడి దూరం

-రెబ్బవరం జెడ్పీహెచ్ఎస్ పాఠశాలను సందర్శించి పదవతరగతి విద్యార్థులకు పరీక్షల సంసిద్ధత పై అవగాహన కల్పించిన జిల్లా కలెక్టర్






**వైరా, సూర్య మేజర్ న్యూస్:** పరీక్షలకు విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా సన్నద్ధమైతే మెరుగైన ఫలితాలు సాధ్యమవుతాయని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. వైరా మండలం రెబ్బవరంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి పదవ తరగతి గదిలో విద్యార్థులతో బోర్డు పరీక్షలకు ఎలా సంసిద్ధం అవుతున్నారు అని అడిగి, ఒత్తిడికి గురి కాకుండా పరీక్షలు సులభంగా రాసేందుకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. ప్రతిరోజు క్రమం తప్పకుండా చేయవలసిన కార్యచరణ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఎవరెస్ట్ శిఖరం అధిరోహించే వీరులు సైతం చిన్న, చిన్న లక్ష్యాలను పెట్టుకుంటూ, వాటిని సాధించడం ద్వారా తుది లక్ష్యం చేరుకుంటారని, అదే విధంగా 10వ తరగతి విద్యార్థులు ఉన్న సమయం ప్రణాళిక ప్రకారం వినియోగించుకుంటే పరీక్షలలో మెరుగైన ఫలితాలు సాధించగలుగుతారని అన్నారు. పరీక్షల పట్ల ఎటువంటి ఒత్తిడి అవసరం లేదని, ప్రతి రోజు కొంత సమయం వాకింగ్, జాగింగ్ వంటి ఫిజికల్ యాక్టివిటీ చేయాలని అన్నారు. నిద్రాహారాలు మానేసి చదువు కోవాల్సిన అవసరం లేదని, ప్రతిరోజు కనీసం 7 నుంచి 8 గంటల పాటు బాగా నిద్ర పోవాలని, విద్యార్థులు

2లో

ఇంగ్లీషు భాషా పరిజ్ఞానం పెరిగేలా

# ఎర్లీ చైల్డ్ రీడ్స్ అమలు..

-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

-విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో నాణ్యమైన పౌష్టికాహారం అందించాలి

- 1 నుంచి 5వ తరగతి విద్యార్థులకు రీడింగ్ స్కిల్స్ పెంపుపై ప్రతిరోజు గంట సమయం కేటాయింపు

-రెబ్బవరం, వైరా గుట్ట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, సిపిఎస్ కేంద్ర ప్రాథమిక పాఠశాలల్లో ఎర్లీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం అమలును తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



2లో

## జైళ్ల శాఖ డీజీపీ డాక్టర్ సౌమ్య మిశ్రాను మర్యాదపూర్వకంగా కలిసిన ఖమ్మం పోలీస్ కమిషనర్



**ఖమ్మం (సూర్య బ్యూరో):** ఖమ్మం జిల్లాకు చేరుకున్న జైళ్ల శాఖ డీజీపీ డాక్టర్ సౌమ్య మిశ్రాని ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

# జాగృతి జనం బాట

-తుమ్మల వెళ్లడం బీ ఆర్ ఎస్ తప్పిదమే

-నన్ను బయటికి నెట్టేశారు..

-మీడియా సమావేశంలో జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత



3లో



# పటిష్ఠ నిఘా ఉండాలి...

- జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్

-ధాన్య కొనుగోళ్లలో రైతులకు ఇబ్బందులు కలుగొద్దు

-చెక్ పోస్ట్, ధాన్య కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా పౌరసరఫరాల అధికారి






**ఖమ్మం (సూర్య బ్యూరో):** సరిహద్దు చెక్ పోస్ట్ వద్ద నిఘా పటిష్టంగా చేపట్టాలని, ఇతర రాష్ట్రాల నుండి ధాన్యం జిల్లా లోకి రాకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్ అన్నారు. మంగళవారం జిల్లా పౌరసరఫరాల అధికారి,

2లో

## పొగమంచులో వాహన ప్రయాణం ప్రమాదకరం : పోలీస్ కమిషనర్



**ఖమ్మం (సూర్య బ్యూరో):** దట్టమైన పొగమంచు సమయాల్లో వాహన ప్రయాణం ప్రమాదకరమని, అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు నివారించాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ప్రయాణికులకు విజ్ఞప్తి చేశారు. ఇటీవల పొగమంచు కారణంగా జరిగిన రోడ్డు ప్రమాదాల దృష్టిలో పెట్టుకొని స్వల్ప నిర్లక్ష్యం పెద్ద ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉందని, పొగమంచు కారణంగా రోడ్లపై ఎదురుగా వచ్చే వాహనదారులు పాదచారులను గమనించే సామర్థ్యం

2లో

# ఇంగ్లీషు భాషా పరిజ్ఞానం పెరిగేలా ఎవ్రీ చైల్డ్ రీడ్స్ అమలు..

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



ఖమ్మం (సూర్య బ్యూరో): పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు ఇంగ్లీష్ భాషా పరిజ్ఞాన ం మెరుగుపర్చి, రీడింగ్ స్కిల్స్ పెంపొందేలాగా ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. వైరా మున్సిపాలిటీ లోని గుట్టబడి ప్రాథమిక పాఠశాల, రెబ్బవరంలోని ప్రభుత్వ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలల్లో ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం అమలును జిల్లా కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదులను తిరుగుతూ విద్యా భోదనను గమనించారు. రెండు, మూడు, నాలుగు, ఐదవ తరగతి గదులలో విద్యార్థులతో ప్రత్యేకంగా అందించిన రైమ్స్ ఎలా వున్నాయి అని అడిగారు. బోర్డు పై ఇంగ్లీషు అక్షరాలు, పదాలు, పద్యాలు వ్రాసి వాటియొక్క ఉచ్చారణ, అర్థం చేసుకుంటూ, తిరిగి చెప్పగలుగుతున్నారా, ధ్వనులను బట్టి ఇంగ్లీష్ పదాలను గుర్తిస్తున్నారా అని విద్యార్థుల సామర్థ్యాన్ని కలెక్టర్ పరిశీలించారు. మధ్యాహ్న భోజనం బాగుంటుందా.. కోడిగుడ్డు ఇస్తున్నారా.. కూరలు రుచిగా ఉంటున్నాయా.. అని ఆరా తీశారు.అనంతరం రెబ్బవరం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి పదవి తరగతి గదిలో విద్యార్థులతో బోర్డు పరీక్షలకు ఏలా సంసిద్దం అవుతున్నారు అని అడిగి, ఒత్తిడికి గురికాకుండా పరీక్షలు సులభంగా రాసేందుకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి విద్యార్థికి చదివే సామర్థ్యం కల్పించాలనే లక్ష్యంతో ప్రత్యేకంగా ఎవ్రీ చైల్డ్ రీడ్స్ అనే కార్యక్రమాన్ని ప్రారంభించామని అన్నారు. విద్యా ప్రమాణాల పెంపుదలతో విద్యార్థు లకు మంచి భవిష్యత్తు లభిస్తుందన్నారు. విద్యార్థులకు ముందుగా చదవడం, చదివింది అర్థం చేసుకోవడం అనే నైపుణ్యాలు రావడం చాలా కీలకమని అన్నారు. ఒక విద్యార్థికి చదివే సామర్థ్యం అందిస్తే



జీవితాంతం ఉపయోగ పడుతుందని, విద్యార్థుల చదివే సామర్థ్యం పెంపు చేయడం కోసం చేపట్టిన ఎవ్రీ చైల్డ్ రీడ్స్ ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్దపెట్టి భోదన చేయాలన్నారు.ప్రతి రోజు విద్యార్థి గంట సేపు చదివే సామర్థ్యంపై అభ్యాసన చేసేలా సాంకేతిక పరిజ్ఞానంతో ఒక బుక్ లెట్ తయారు చేయడం జరిగిందని అన్నారు. బుక్లెట్ లో ఉన్న అంశాలను తూ.చ. తప్పకుండా ఉపాధ్యాయులు ఫాలో అవుతూ పిల్లల చదివే సామర్థ్యం పెంపొందేలా కృషి చేయాలని అన్నారు.ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమ పర్యవేక్షణకు ఒక యాప్ తయారు చేశామని, దీనిని యూ.డి.ఐ.ఎస్. తో అనుసంధానం చేయడం వల్ల ఎటువంటి డాటా ఎంట్రీ అవసరం ఉండదని, ప్రతి బుధవారం విద్యార్థి రీడింగ్ స్కిల్స్ ఏ స్థాయిలో ఉన్నాయో (అక్షరాలు, పదాలు, వ్యాఖ్యలు) అప్ డేట్ మాత్రం చేయాలని అన్నారు. ఆంగ్ల అక్షరాలను ఫోనెటిక్ సౌండ్ తో సహా నేర్పేలా కోర్సు డిజైన్ చేశామని అన్నారు. ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ పెడితే ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం పరిపూర్ణంగా అమలు చేయవచ్చని, నెల రోజుల తర్వాత ప్రతి విద్యార్థి కనీసం ఒక పేరాగ్రాఫ్ చదివి అర్థం చేసుకునే స్థాయికి చేరుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం ప్రతి రోజు పాఠశాల సమయాల్లోనే ప్రాథమిక తరగతి విద్యార్థులకు అమలు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఇవో దీక్షారైనా, విద్యా శాఖ సిఎంఓ ప్రవీణ్, వైరా తహసీల్దారు శ్రీనివాసరావు, హెడ్ మాస్టర్ లు, టీచర్లు, అధికారులు, పాల్గొన్నారు.

# పర్యావరణం గురించి ప్రపంచానికి చాటిన గొప్ప వ్యక్తి వనజీవి





ఖమ్మం (సూర్య బ్యూరో): ప్రపంచానికి పర్యావరణం గురించి వివరించిన గొప్ప వ్యక్తి వనజీవి రామయ్య అని తెలంగాణా జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కొనియాడారు.జాగృతి జనంబాట కార్యక్రమంలో భాగంగా మంగళ వారం సాయంత్రం ఖమ్మం జిల్లా రెడ్డిపల్లిలో వనజీవి రామయ్య కుటు ంబ సభ్యులను ఆమె పరామర్శించారు.తన భార్యతో కలిసి రామయ్య చెట్లు నాటటం వల్ల లాభాలను వివరించారని అన్నారు.భారత ప్రభుత్వం ఆయన చేస్తున్న కృషిని గుర్తించి పద్మశ్రీ అవార్డు ఇచ్చిందన్నారు.గతంలో ఆయన చేసిన కృషికి అటవీశాఖ నుంచి పెన్షన్ వచ్చేదని,ఆయన మరణించిన తరువాత భార్యకు అటవీశాఖ వారు ఇవ్వడం లేదన్నారు.రామయ్య మొక్కలు నాటడం లో ఆయన భార్య పాత్ర కూడా ఉందన్నారు.ప్రభుత్వం బాధ్యత తీసుకుని పద్మశ్రీ వనజీవి రామయ్య కుటుంబానికి న్యాయం చేయాలన్నారు. గతంలో ఇచ్చినమాదిరిగానే పెన్షన్ ఇచ్చి, ఆదుకోవాలన్నారు.

# జోస్ అలుక్కాస్ 'మనసు బంగారం' 1,72,640/- రూపాయలు విరాళం



వైరా సూర్య ఆర్ సి ః స్థానిక ప్రాథమిక పాఠశాల, వైరా విద్యార్థినీ విద్యార్థులు కింద కూర్చుంటున్నారని తెలుసుకున్న ఖమ్మం లోని 'జోస్ అలుక్కాస్' బంగారు షాప్ యాజమాన్యం గొప్ప మనసు చాటు కుంది. రూ. 1,72,640/- విలువైన బల్లలను, మైక్ సెట్ ను అందించారు. ఈ కార్యక్రమంలో జోస్ అలుక్కాస్ ఖమ్మం బ్రాంచ్ మేనేజర్ సిరిల్,



వారి బృందం మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నాగబత్తిని స్వప్న, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. జోస్ అలుక్కాస్ వారి దాతృత్వానికి గాను పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు తల్లిదండ్రులు ఆ సంస్థ యాజమాన్యాన్ని ఘనంగా సన్మానించారు.

# పటిష్ట నిఘా ఉండాలి... జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్



మొదటిపేజీ తరువాయి

ముదిగొండ మండలం వల్లభి వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్, ధాన్య కొనుగోలు కేంద్రాల తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా పౌరసరఫరాల అధికారి మాట్లాడుతూ, మద్దతు ధరతో పాటు, సన్న వడ్లకు ప్రభుత్వం 500 రూపాయల బోనస్ ఇస్తున్నందున, ఇతర రాష్ట్రాల నుండి సన్న ధాన్యం వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ధాన్య రవాణాకు సంబంధించి పత్రాలు తనిఖీ చేయాలని, అక్రమ రవాణా అయితే కేసులు నమోదు చేసి, వాహనాలు సీజ్ చేయాలని అన్నారు. చెక్ పోస్ట్ నిర్వహణ రిజిస్టర్లు పరిశీలించారు. అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచించారు.వల్లభి ధాన్య కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసి, ఇంతవరకు ఎంత మేర ధాన్యం కొనుగోలు చేసింది, ఎంతమేర సంబంధిత మిల్లులకు రవాణా చేసింది, ఎంత మేర నమోదులు చేసింది పరిశీలించారు. రైతులకు కనీస మౌళిక సదుపాయాల కల్పన చేయాలని, కొన్న ధాన్యాన్ని వెంట వెంటనే ట్యాగ్ చెందిన మిల్లులకు రవాణా చేయాలని అన్నారు. రైతులకు ధాన్యం డబ్బులు అందేలా సంబంధిత నమోదులు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా పౌరసరఫరాల అధికారి అన్నారు. ఈ సందర్భంగా పౌరసరఫరాల శాఖ డిటి విజయ్ బాబు, అధికారులు, తదితరులు ఉన్నారు.

# ప్రణాళికాబద్ధ సన్నద్ధతతో మెరుగైన ఫలితాలు.... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

మొదటిపేజీ తరువాయి

మంచి ఆహారం తీసుకుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, బయట జంక్ ఫుడ్ ఎట్టి పరిస్థితుల్లో తీసుకోవద్దని కలెక్టర్ సూచించారు. మనం ఎంత సమయం చదువుతున్నాం అనే దానికంటే ఎంత శ్రద్ధగా చదువుతున్నా మనేది చాలా ముఖ్యమని కలెక్టర్ తెలిపారు. ఉపాధ్యాయుల సహకారం తీసుకుంటూ పరీక్షలకు బాగా సన్నద్ధం కావాలని, ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని కలెక్టర్ సూచించారు. 10వ తరగతి మెయిన్ పరీక్షల కంటే ముందు వీలైనంత మేర అధిక సంఖ్యలో ప్రీ ఫైనల్ పరీక్షలు రాయాలని కలెక్టర్ తెలిపారు. పరీక్షలు అధికంగా రాయడం వల్ల తుది పరీక్షలను ఎటువంటి ఒత్తిడి లేకుండా సులభంగా రాయగలుగుతామని అన్నారు. మనం చదివిన దానికంటే రాసిన అంశాలు అధికంగా గుర్తుండిపోతాయని కలెక్టర్ తెలిపారు.పెద్ద క్రీడాకారులు క్రీడా పోటీ రోజు మాత్రమే కాకుండా ముందు రోజులలో ఎలా ప్రాక్టీస్ చేస్తారో, విద్యార్థులు కూడా మెయిన్ పరీక్షలకు ముందు వీలైనంత మేరకు ప్రాక్టీస్ పరీక్షలు రాయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి రోజు ఏదో ఒక సబ్జెక్టు నుండి 4 నుంచి 5 పాఠ్యాంశాలకు సంబంధించిన పరీక్ష రాయాలని కలెక్టర్ సూచించారు. మనం ఏ సబ్జెక్టులో బలహీనంగా ఉన్నామో గమనించి, ఆ సబ్జెక్టులో మెరుగైన మార్కులు సాధించేందుకు ఉపాధ్యాయుల సహకారంతో ప్రణాళిక బద్ధంగా ప్రిపేర్ కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీసీవో దీక్షా రైనా, వైరా తహసీల్దారు శ్రీనివాసరావు, హెడ్ మాస్టర్, టీచర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పొగమంచులో వాహన ప్రయాణం ప్రమాదకరం : పోలీస్ కమిషనర్

మొదటిపేజీ తరువాయి

గణనీయంగా తగ్గి ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. ముఖ్యంగా వాహనాలను వేగంగా నడపకూడదని, ముందుగా వాహన పరిస్థితిని తనిఖీ చేసుకోవాలని, డ్రైవింగ్ సమయంలో సెల్ ఫోన్ మాట్లాడటం, అనుకోకుండా ఓవర్‌టేక్ చేయడం, ట్రాఫిక్ నియమాల ఉల్లంఘనలు వంటి ప్రమాదకర చర్యలు పూర్తిగా నివారించాలని సూచించారు.

# జాగృతి జనం బాట

సూర్య ప్రతినిధి ఖమ్మం

తుమ్మల లాంటి సీనియర్ నేతలను వదులుకోవడంతోనే బీఆర్ఎస్ ఎన్నికల్లో ఓడిందిసీనియర్ నేతలను వదులుకొని కేసీఆర్ గారు తప్పిదం చేశారు.రాజకీయ పార్టీ గురించి ఇప్పుడే ఆలోచన లేదు. ఇంకా చాలా నేర్చుకోవాలి. ఇలాంటి పలు విషయాలను మంగళవారం ఖమ్మంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత వెల్లడించారు.కాంగ్రెస్ పేరు ఎత్తితేనే ప్రజలు లకారాలతో తిడుతున్నారు. అయినా జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఆ పార్టీ ఎలా గెలిచింది?.ప్రతిపక్షాలైన బీఆర్ఎస్, బీజేపీ వైఫల్యాలతోనే కాంగ్రెస్ గెలిచింది. జాగృతి జనం బాటతో అధికార, ప్రతిపక్షాలు నిద్ర లేస్తున్నాయి. 20 ఏళ్లు పనిచేసిన నన్ను కుట్ర చేసి పార్టీ నుంచి, కుటుంబం నుంచి దూరం చేశారు.అలాంటి వారి గురించి కచ్చితంగా మాట్లాడుతాను.నేను చాలా ధైర్యవంతురాలిని. ఆరు నెలలు జైల్లో పెట్టినా భయపడలేదు.వేరే వాళ్లైతే డిప్రెషన్ తో ఇంటికే పరిమితమయ్యే వాళ్లు. తెలంగాణ ఆడబిడ్డలు రాజకీయాల్లోకి ధైర్యంగా రావాలనే వారి బరువును భుజానికి ఎత్తుకున్నా. నాపై ఇంకా నీచస్థాయిలో దాడి చేస్తారు. అయినా సరే బెదిరేది లేదు. బీసీలకు పార్టీ పరంగా సీట్లు అంటూ ముఖ్యమంత్రి మోసం చేస్తున్నాడు.ఆయన చర్య వందకు వెయ్యి శాతం బీసీలను మోసం చేయటమే ముఖ్యమంత్రి బీసీ ద్రోహిగా మిగిలిపోవద్దు బీసీ రిజర్వేషన్లు పెంచాకే స్థానిక సంస్థల నిర్వహించాలి. ఇప్పుడే రాజకీయ పార్టీ గురించి ఆలోచన చేయటం లేదు. నేను ఇంకా చాలా నేర్చుకోవాల్సి ఉంది. ప్రస్తుతం ప్రజల సమస్యలపై పోరాటం చేస్తున్నాం.కేసీఆర్ లాంటి రాజకీయ అనుభవజ్ఞులే తప్పులు చేశారు. అందుకే నేను చాలా నేర్చుకోవాలని అనుకుంటున్నా. గతంలో నన్ను నిజామాబాద్ కు మాత్రమే పరిమితం చేశారు. మళ్లీ మేము జాగృతిని బలోపేతం చేసుకుంటాం. ప్రజల కోసం పోరాటం చేస్తాం.రాష్ట్రంలో ప్రస్తుతం అధికార పక్షం, ప్రతిపక్షం నిద్ర పోతుంది. పార్టీ పెట్టాలనుకుంటే ప్రజలకు వజ్రాయుధమయ్యే విధంగా పార్టీని పెడతాం. ఏదో పార్టీ పెట్టామా? నడిపించామా అన్నట్లుగా మాత్రం చేయం. పార్టీ పెట్టేది ఉంటే మాత్రం హైదరాబాద్ లో ప్రెస్ మీట్ పెట్టి ఢంకా బజాయించి ప్రకటిస్తా. జాగృతి గత 20 ఏళ్లుగా రాజకీయ అంశాలపై మాట్లాడుతోంది. పోరాటం చేస్తోంది. పార్టీ లేకుండా కూడా రాజకీయ అంశాలపై మా పోరాటం కొనసాగుతుంది. బీఆర్ఎస్ తో నాకు సంబంధం లేదు. 20 ఏళ్లు ఆ పార్టీ కోసం పనిచేశా. 20 ఏళ్లు పార్టీ లో ఉండి బయటకు వచ్చాక పార్టీ నాయకుడిని విమర్శించటం నీచ సంస్కృతి. నేను కేసీఆర్ ని విమర్శించటం లేదు. నా మీద కుట్ర చేసి పార్టీకి, కుటుంబానికి కొంతమంది దూరం చేశారు. వారి మీద మాత్రం నేను కచ్చితంగా మాట్లాడుతాను. అలాగని ప్రూఫ్ లేకుండా మాట్లాడే వ్యక్తిని కాదు. కచ్చితంగా అన్ని ఆధారాలుంటేనే మాట్లాడుతాను. అదే విధంగా సొంత బిడ్డను నన్ను కూడా బయటకు పంపించారు. దీంతో చాలా మంది పార్టీలో ఉన్న వారు తమ పరిస్థితి ఏంటీ అనుకుంటున్నారు. సమయం, సందర్భం వచ్చినప్పుడు కచ్చితంగా వాళ్లు స్పందిస్తారు. అసలు కాంగ్రెస్ పేరు చెబితేనే ప్రజలు లకారాలతో తిడుతున్నారు.అలాంటి పార్టీ ఇవ్వాల జూబ్లీహిల్స్ లో ఎలా గెలిచింది? దీని కచ్చితంగా ప్రతిపక్షాలైన బీఆర్ఎస్, బీజేపీ ల వైఫల్యమే కారణం. దేశంలో కాంగ్రెస్ ప్రతిపక్షంగా విఫలమైంది. బీహార్ లో ఘోరంగా ఓడిపోయిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో ఎలా గెలిచింది? అంటే ప్రజల తరపున పోరాటం చేయాల్సినంత ప్రతిపక్షాలు చేయటం లేదు. అందుకే జాగృతి సంస్థగా మేము ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తాం. అప్పుడు నాతో ప్రయోజనం పొందిన వాళ్లే వారు కూడా ఇప్పుడు నాతో పాటు రాలేదు. నాతో ఉన్న వారంతా కూడా ఒక్క పైసా ప్రయోజనం పొందని వారే. తెలంగాణ ఉద్యమంలో ఎంతో పోరాడిన వాళ్లే. బీటీ బ్యాచ్ అంతా కూడా అక్కడ ఉంటే...యూటీ బ్యాచ్ నాతో ఉంది. ఇప్పటికీ కూడా నా దగ్గరకు వచ్చి ఎవరైనా ఏదైనా పని కావాలంటే నా శక్తి మేరకు కృషి చేస్తా. నా ద్వారా ప్రయోజనం పొంది ఎమ్మెల్యే స్థాయి వరకు వచ్చిన వారు నాతో పాటు రాలేదు. ఇక బీఆర్ఎస్ లో నాతో పనిచేసిన జాగృతి వాళ్లను హేళన చేశారు. పక్కన పెట్టారు. మేము చేసిన కృషి మొత్తాన్ని మర్చిపోయి మమ్మల్ని దూరం పెట్టారు.ఇప్పటికీ జాగృతి ఐడియాలజీతో ఉన్న వారు నాతోనే ఉన్నారు. మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్ల కోసం ఎంతో కమిట్ మెంట్ తో పనిచేస్తున్నా. అదే బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్లు రావాలి. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు అనేది మొదటి స్టెప్ మాత్రమే. . రాజ్యాంగంలో బ్యాక్ వర్డ్ క్లాస్ అని పెట్టారు. బ్యాక్ వర్డ్ క్యాస్ట్ అని లేదు. దీంతో బీసీలకు రాజకీయ రిజర్వేషన్లు అనేది కష్టంగా మారింది. తెలంగాణలో ఎస్సీ వర్గీకరణ చేశామని సీఎం అంటున్నారు. కానీ వారికి రాజకీయంగా వర్గీకరణను అమలు చేయటం లేదు. కేవలం విద్య, ఉద్యోగాల్లోనే రిజర్వేషన్లు అంటున్నారు. ఎస్సీలు, బీసీల్లో వెనుకబడిన వారి కోసం ఎవరు పోరాటం చేయటం లేదు. బీఆర్ఎస్ వాళ్ల నా మీద ఏదీ పడితే అది మాట్లాడి ప్రూవ్ చేసుకోమంటున్నారు. ఖమ్మంలో మేము మార్కెట్ సందర్శనకు వెళ్తామన్న రోజే వాళ్లు వెళ్లేందుకు కార్యక్రమం పెట్టుకున్నారు. ఇన్ని రోజులు ఏమైంది? మేము రాగానే గుర్తుకు వచ్చిందా?మేము జనం బాట అంటూ ప్రజల్లో తిరగటంతో పాలక పక్షం, ప్రతిపక్షం నిద్ర లేస్తున్నారు. అక్రమ కేసుతో ఆరు నెలలు నన్ను జైల్లో పెట్టారు. వేరే వాళ్లైతే డిప్రెషన్ లో ఇంటికే పరిమితమయ్యే వాళ్లు. కానీ నేను చాలా ధైర్యవంతురాలిని. తెలంగాణ ఆడబిడ్డల్లో ధైర్యం నింపేందుకే జనం బాట పట్టాను. నాపై ఇంకా దిగజారి దాడి చేస్తారని నాకు తెలుసు. అయినా సరే తెలంగాణ ఆడబిడ్డల బరువు నా భుజాల మీద మోస్తా. వాళ్లు రాజకీయాల్లోకి వచ్చేందుకు భయపడవద్దనే నేను పోరాటం చేస్తున్నా. అందరికీ అవకాశం, అభివృద్ధి, ఆత్మగౌరవమనేది మా విధానం.ఫ్రెంచ్ విప్లవం, తెలంగాణ సాయుధ పోరాటం, తెలంగాణ మలి ఉద్యమం స్ఫూర్తిగా మేము ఈ నినాదం తీసుకున్నాం. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఏమీ జరగలేదా అంటే కొంతవరకు చేసుకున్నాం. మార్కెట్ కమిటీలో అన్ని వర్గాలకు కేసీఆర్ గారు రిజర్వేషన్లు పెట్టి అవకాశం ఇచ్చారు. కానీ ఇంకా అన్ని స్థాయిల్లో అందరికీ అవకాశాలు రావాల్సి ఉంది. ఈ ముఖ్యమంత్రి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు లేకుండా ఎన్నికలకు వెళ్లమని చెప్పారు. కానీ ఇప్పుడు పార్టీల వారీగా రిజర్వేషన్లు ఇస్తామని చెబుతున్నారు. పార్టీల వారీగా ఇచ్చేందుకు మీరు బీసీలకు బిచ్చం వేయటం లేదు. పార్టీ పరంగా ఇవ్వటమంటే నూటికి వెయ్యి శాతం బీసీలను మోసం చేయటముమాట్లాడితే ముఖ్యమంత్రి గ తమిళనాడు మాదిరిగా రిజర్వేషన్లు సాధిస్తామంటారు. కానీ ఆ దిశగా ఒక్క స్టెప్ కూడా తీసుకోలేదు. ఒక్కసారైనా ఢిల్లీ వెళ్లి ప్రధానమంత్రి తో ఈ అంశంపై మాట్లాడారా? ఇప్పటికిప్పుడు స్థానిక ఎన్నికలు నిర్వహించాల్సి నంత తొందరేమి వచ్చింది. తమిళనాడు లో 9 ఏళ్లు ఎన్నికలు నిర్వహించలేదు.అప్పటి ప్రధానమంత్రి పీవీ నరసింహారావు చొరవ తీసుకొని రిజర్వేషన్లు ఇచ్చిన తర్వాతే ఎన్నికలు నిర్వహించారు. ఢిల్లీలో రెండు సార్లు దొంగ దీక్ష చేశారు. ఆ దీక్షకు రాహుల్ గాంధీ, సోనియా గాంధీ రాలేదు. కనీసం కేసీ వేణుగోపాల్ లాంటి నాయకులు కూడా రాలేదు. ముఖ్యమైన వ్యక్తులే రాకుండా మీరు దీక్షలు చేశారు. పార్టీ పరంగా మీరిచ్చేది ఏంటీ? బీఆర్ఎస్ పుట్టిననాటి నుంచి బీసీలకు 51 శాతం రిజర్వేషన్లు ఇస్తోంది. దాని కారణంగా మార్పు రాలేదనే చట్టపరంగా రిజర్వేషన్లు కావాలని అడుగుతున్నాం. సర్పంచ్ ఎన్నికల్లో పార్టీ పరంగా సీట్లు అంటూ కాంగ్రెస్ బీసీ సమాజానికి ద్రోహం చేస్తోంది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యేక ఆలోచన కలిగిన జిల్లా ఖమ్మం జిల్లా. తెలంగాణ సాయుధ పోరాటానికి, మలి దశ ఉద్యమానికి ఊపిరులు అందించింది. 1969 ఉద్యమంలో బత్తుల రవీందర్ చేసిన దీక్షతో ఉద్యమం ఎగిసి పడింది. ఇక్కడకు వచ్చాక ఉద్యమం మరింత ఎగిసిపడింది. పీడీఎస్ యూ, న్యూ డెమక్రసీ సహా ప్రజా సంఘాల వారంతా కేసీఆర్ ని కళ్లలో పెట్టుకున్నారు. ఎంతో చైతన్యం కలిగిన ఖమ్మం జిల్లా ప్రజలు నాకు మద్దతివ్వాలని కోరుతున్నాజలగం వెంగళ రావు సీఎం అయ్యాక ఖమ్మంకు పరిశ్రమలు, నీళ్లు తెచ్చారు. ఖమ్మం జిల్లాలో ఏ పోరాటం వచ్చిన ఎర్రజెండా పార్టీలతో మేము కలిసి పనిచేస్తామని ప్రకటిస్తున్నా. సీతారామ ప్రాజెక్ట్ 12 ఏళ్లు అయినప్పటికీ ఇప్పటికీ పూర్తి కాలేదు. కానీ ప్రాజెక్ట్ అంచనా వ్యయం 7 వేల కోట్ల నుంచి 19 వేల కోట్లు చేరింది. ఇప్పటికైనా జిల్లా మంత్రి తుమ్మల ఈ ప్రాజెక్ట్ ను పూర్తి చేసే బాధ్యత తీసుకోవాలి. తెచ్చుకున్న తెలంగాణ లో ప్రతి ఒక్కరికీ మేలు జరగాలి. సామాజిక తెలంగాణ ద్వారానే మనం అందరికీ మేలు చేయగలం. ఖమ్మం జిల్లాలో ఆంధ్రా, తెలంగాణ, ఆదివాసీ, గిరిజనులు ఇలా అన్ని రకాల ప్రజలు ఉంటారు. కానీ ఈ జిల్లాలో సామాజిక న్యాయం జరగలేదు. మొత్తం ఖమ్మం చరిత్రలోనే ఒక్క బీసీకి మాత్రమే మంత్రి పదవి దక్కింది. మహిళల్లో కూడా ఒకరిద్దరికీ మాత్రమే మంచి పదవులు దక్కాయి. పొలిటికల్ బ్యాక్ గ్రౌండ్ లేని యువత, మహిళలకు రాజకీయ అవకాశాలు వచ్చేందుకు మేము పోరాటం చేస్తాం. సత్తుపల్లిలో ఉన్న మోడల్ స్కూల్ ను సందర్శించాం. అక్కడ ముందు మోడల్ స్కూల్ భవనం, వెనకాల పాత భవనం ఉంది. పాత భవనంలో పై కప్పు ఎప్పుడు ఊడిపోతుందో తెలియని పరిస్థితి. దీంతో అక్కడున్న 150 మంది ఆడపిల్లలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బతుకుతున్నారు. మనం ఒక ప్రాజెక్ట్ కోసం 20 వేల కోట్లు ఖర్చు పెడుతున్నాం. కానీ విద్యార్థుల భవనం కోసం 2 కోట్లు కూడా ఖర్చు పెట్టలేమా? మన ప్రాధాన్యతలు కచ్చితంగా మార్చుకోవాల్సిన అవసరముంది. ప్రాధ్యాన్యతలు నిర్దేశించుకునేందుకు అందరికీ మేలు జరిగేందుకు జాగృతి పనిచేస్తుంది. మధిరలో డిప్యూటీ సీఎం భట్టి ఎంతో అభివృద్ధి చేశారని భావించా. కానీ ఇక్కడ మున్సిపాలిటీలో చాలా సమస్యలు ఉన్నాయి. గ్రామపంచాయితీ గా ఉన్నప్పుడే బాగుండేదని ప్రజలు అంటున్నారు. మున్సిపాలిటీలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేయాలని కోరుతున్నా. బీఆర్ఎస్ కు పేరు రావద్దని వంద పడకల హాస్పిటల్ కు భట్టి తాళం వేశారు. దీంతో మధిర ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.మధిర లో జూనియర్ కాలేజ్ అధ్వాన్నంగా ఉంది. సౌకర్యాలు పెంచాలి. జమలాపురం వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని రెండవ తిరుపతి అంటారు. ఈ ఆలయ అభివృద్ధి కోసం ప్రభుత్వ పరంగా ఆదాయం వచ్చేలా చేయాలి. 26 ఏళ్ల క్రితం లెదర్ పార్క్ కోసం భూమి ఇచ్చారు. ఐతే ఆ పార్క్ కారణంగా పొల్యుషన్, వాసన వస్తుందని స్థానిక ప్రజలు అంటున్నారు. దానికి ప్రత్యామ్నాయంగా వేరే పరిశ్రమ తీసుకొచ్చి స్థానికులకు ఉపాధి కల్పించాలి. పాతర్లపాడు గ్రామంలో సామినేని రామారావు ని దారుణంగా చంపేశారు.20 రోజులైనా ఎఫ్ఐఆర్ లో పేర్లు ఉన్న వారిని పోలీసులు విచారించలేదు.మధిరలో ఇది మూడో రాజకీయ హత్య. ఇలాంటి విషయాల్లో పోలీసులు మౌనం మంచిది కాదు. తెలంగాణలో హత్య రాజకీయాలనుఎంకరేజ్ చేయవద్దు. ఈ మూడు రాజకీయ హత్యలపై డీజీపీ దృష్టి పెట్టి విచారణ చేపట్టాలి. రేపు హైదరాబాద్ లో డీజీపీ ని కలుస్తాం. రామారావు కుటుంబ సభ్యులతో కలిసి వినతి పత్రం ఇస్తాం. సింగరేణి లో కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను తెలుసుకున్నాం. రేపు సింగరేణి భవన్ ముట్టడికి పిలుపునిచ్చాం. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక డిపెండెంట్ ఉద్యోగాలు లేకుండా చేసింది. సీతారామ ప్రాజెక్ట్ లో భాగంగా సత్తుపల్లి టన్నెల్ ను చూశాం. ఇంకా పనులు పూర్తి కావటానికి ఏడాది సమయం పడుతుందంటున్నారు. త్వరగతిన పనులు పూర్తి చేయాలి. భద్రాద్రి కొత్తగూడెం వాసులకు కూడా నీళ్లు వచ్చే ప్రయత్నం చేయాలి. డోర్నకల్ ప్రజలకు కూడా ఏ విధంగా సాయం చేయవచ్చో ప్రభుత్వం ఆలోచించాలి. వైరాలో ని వెజిటేబుల్ మార్కెట్, ఖమ్మం లోని ఖానాపూర్ మార్కెట్లను తొందరగా పూర్తి చేయాలి. ఇక్కడి ప్రజలకు ఉపాధి కోసం మిర్చి, పత్తి ఆధారిత పరిశ్రమలు తీసుకురావాలి. ఖమ్మంలో చాలా మంది ఉద్యమకారులు కలిశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వారికి ఇస్తామన్న 250 గజాల స్థలం, పెన్షన్లు వెంటనే ఇవ్వాలి. ఖమ్మం లో వనజీవి రామయ్య మరణం తర్వాత ఆయన స్మృతిని కొనసాగించే పనులు చేయటం లేదు. ఖమ్మంలో ఈకో పార్క్ ఏర్పాటు చేసి వనజీవి రామయ్య పేరు పెట్టాలి. అదే విధంగా ఖమ్మంకు యూనివర్సిటీ లేదు. యూనివర్సిటీ సాధించాలి. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి కోత పెట్టారు.ఇచ్చిన ఇళ్లకు కూడా బిల్లులు రావటం లేదు. దానిపై మంత్రులు రివ్యూ చేయాలి. మున్నేరు వరదలో మునిగిన పేదలు ఉండే కాలనీల్లో రిటైనింగ్ వాల్స్ కంప్లీట్ చేయాలి. హైదరాబాద్ లో హైడ్రా ఏర్పాటు కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా రియల్ ఎస్టేట్ నష్టపోతోంది. ఎంతో మంది వ్యాపారులు, ఏజెంట్లు, పార్ట్ టైమ్ చేసుకునే వాళ్లు నష్టపోయారు. హైడ్రా ద్వారానే వెంచర్లకు సర్టిఫికెట్లు ఇవ్వాలి. హైడ్రాను పాజిటివ్ గా వాడుకొని అందరికీ లాభం చేయండి. గ్రానైట్ పరిశ్రమ వారు చాలా ఇబ్బందుల్లో ఉన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ వాళ్లపై పన్ను భారం మోపింది. దాన్ని తగ్గించాలి. అదే విధంగా గ్రానైట్ వ్యాపారులు కూడా ఇచ్చిన పర్మిషన్ కన్నా ఎక్కువగా తవ్వొద్దు. ఈ ప్రాంతంలో సిరిసంపదలు మీరు తీసుకొని ఇక్కడి ప్రజలకు కాలుష్యం ఇస్తున్నారు. కానీ స్థానికుల ఉపాధి కల్పించటం లేదు. ఇతర రాష్ట్రాల వారికి ఉద్యోగాలు ఇస్తున్నారు. స్థానికులకు ట్రైనింగ్ ఇచ్చి వారిని పనిలో పెట్టుకోవాలి. పత్తి రైతుల గోస చాలా దారుణంగా ఉంది. మొంథా తుపాను కారణంగా ఖమ్మం రైతులు ఎక్కువగా ఎఫెక్ట్ అయ్యారు. బీహార్, జూబ్లీహిల్స్ ఎన్నికలు ఎలాగు అయిపోయాయి.ఇప్పుడైనా రైతుల సమస్యలపై ప్రభుత్వం దృష్టి పెట్టాలి. నిరుద్యోగుల ద్వారా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ వారిని ఇబ్బంది పెడుతోంది. వెంటనే జాబ్ క్యాలెండర్ వేసి దాని ప్రకారం జాబ్స్ నింపాలి. గ్రూప్స్ ఉద్యోగాలే కాకుండా ఇతర ఉద్యోగాలను కూడా నింపాలి. ఆపరేషన్ కగార్ కు మొదటి నుంచి నేను వ్యతిరేకంగా మాట్లాడాను. నక్సలైట్ల సమస్యను శాంతి భద్రతల సమస్యగా కాకుండా సామాజిక సమస్యగా కేంద్రం చూడాలి. పత్తి కొనుగోళ్ల విషయంలో బీజేపీ నాయకులు తప్పించుకు తిరుగుతున్నారు. బీసీల కోసం గానీ పత్తి రైతుల కోసం గానీ ఆ పార్టీ నాయకులు ఏమీ చేయటం లేదు. తెలంగాణ నుంచి 8 మంది ఎంపీలను ఇస్తే ఇక్కడి ప్రజల కోసం పనిచేయటం లేదు. మోడీ, అమిత్ షా కాళ్లు పట్టుకోనైనా సరే పత్తి రైతులకు మేలు చేయాలి. ఒక పక్క ఆపరేషన్ కగార్ తో రక్తం ఇక్కడి బిడ్డల రక్తం తాగుతున్నారు.మరో పక్క గెలిపించిన ప్రజల కోసం ఏమీ చేయటం లేదు. ప్రజల బాగోగుల్లో భాగం పంచుకోవాలని బీజేపీ నేతలను డిమాండ్ చేస్తున్నా.

# గూడూరుపాడు అభివృద్ధికి 8.50 కోట్లు మంజూరు



**- బీటీ రోడ్లు, సీసీ రోడ్లు, ఆరోగ్య ఉపకేంద్రంతో గ్రామాన్ని మోడల్‌గా తీర్చిదిద్దుతున్న ప్రభుత్వం**

**- అర్హులందరికీ మూడు విడతల్లో ఇందిరమ్మ ఇండ్లు : మంత్రి పొంగులేటి**

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:**

గూడూరుపాడు గ్రామ అభివృద్ధి కోసం ప్రజా ప్రభుత్వం గత రెండేళ్లలో ?8 కోట్లు 50 లక్షలు విడుదల చేసిందని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఖమ్మం రూరల్ మండలం గూడూరుపాడులో పలు అభివృద్ధి పనులకు ఆయన సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మంత్రి మాట్లాడుతూ గూడూరుపాడు%-%ఆకేరు మార్గానికి ?1.10 కోట్లు, ఎం.వి.పాలెం%-%గూడూరుపాడు రహదారి నుండి చెరువు అలుగు వరకు ?3.30 కోట్లు, గూడూరుపాడు%-%గొర్లపాడు రహదారికి ?2.97 కోట్లు మంజూరు చేసి బీటీ రోడ్ల నిర్మాణం చేపట్టామని తెలిపారు. గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణానికి ?35 లక్షలు, ఆరోగ్య ఉపకేంద్రం భవనానికి ?21 లక్షలు, త్రాగునీటి సదుపాయాలకు ?7 లక్షలు కేటాయించామని చెప్పారు. "ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గూడూరుపాడు గ్రామ అభివృద్ధి ఏ కోణంలోనూ వెనుకబడకుండా చర్యలు తీసుకున్నాం. గ్రామాభివృద్ధి కోసం మొత్తం ?8.50 కోట్లు విడుదలయ్యాయి. స్థానికుల డిమాండ్ మేరకు కోల్డ్ స్టోరేజ్ రహదారిని కూడా ఆమోదం తెలుపుతున్నాం" అని మంత్రి పేర్కొన్నారు. "పేదలకు ఇండ్లు ఇవ్వాలన్న ఆలోచన గత పాలకులకు లేదు. అయితే ఇందిరమ్మ ప్రభుత్వం తొలి విడతలోనే 4.5 లక్షల ఇళ్లు మంజూరు చేసింది. గూడూరుపాడులో ఇప్పటికే 17 ఇందిరమ్మ ఇండ్లు



ఆమోదం పొందాయి. రాబోయే మూడు విడతల్లో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇండ్లను తప్పక అందిస్తాం" అని అన్నారు. "రైతు భరోసా కార్యక్రమం ద్వారా కేవలం 9 రోజుల్లో 9 వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశాం. సన్న వరి ధాన్యానికి మద్దతు ధరతో పాటు ?500 బోనస్ అందిస్తున్నాం. రైతును రాజు చేయడం మా ప్రభుత్వ లక్ష్యం" అని తెలిపారు. గురుకులాల్లో 40% డైట్ చార్జీలు, 200% కాస్మోటిక్స్ చార్జీల పెంపు చేపట్టామని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇళ్లకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఉగాది నుంచి సన్న బియ్యం పంపిణీ, రాష్ట్రవ్యాప్తంగా 16 లక్షల రేషన్ కార్డుల విడుదల జరిగిందని గుర్తుచేశారు. "పేదలకు ఇచ్చిన ప్రతి మాట నెరవేర్చడానికి మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. సంక్షేమం అభివృద్ధి అనే రెండు రెక్కలతో రాష్ట్రాన్ని ముందుకు తీసుకుపోతున్నాం. ప్రజలు ఇచ్చిన ఆశీర్వాదాలు ఇలాగే కొనసాగాలని కోరుకుంటున్నా" అని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్‌రెడ్డి, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఆర్డీఓ నరసింహారావు, ఆర్అండ్‌బి ఎస్ఈ యాకోబు, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# మంత్రి పొంగులేటి కృషితోనే తండాల అభివృద్ధి

**- మండల కాంగ్రెస్ నాయకులు....**

**-3.75 కోట్లతో బిటి రోడ్ నిర్మాణ పనులు ప్రారంభం**

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...**

పదేళ్లపాటు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ హయాంలో అభివృద్ధికి నోచుకోని మారుమూల తండాలు,గ్రామాలు నేడు తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ,గృహనిర్మాణ,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రత్యేక కృషితో అభివృద్ధిలో సరికొత్త రూపు సంతరించుకుంటున్నాయని మండల కాంగ్రెస్ నాయకులు అన్నారు. కూసుమంచి మండలంలోని ధర్మతండాలో ధర్మాతండా నుండి లోక్యాతండా వయా కొత్తతండా వరకు సుమారుగా 3.75 కోట్ల రూపాయలతో నూతనంగా మంజూరైన బిటి రోడ్ నిర్మాణ పనులను మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కూసుమంచి మండల నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వం గిరిజన తండాలను చిన్న చూపు చూస్తూ అభివృద్ధిని విస్మరిస్తే,ప్రజా ప్రభుత్వం ఏర్పడిన అతి తక్కువ వ్యవధిలోనే మంత్రి పొంగులేటి చొరవతో గిరిజన తండాలు సైతం అభివృద్ధిలో అగ్రగామిగా రూపు దిద్దుకుంటున్నాయాని తెలిపారు.



అనంతరం బిటి రోడ్ మంజూరుకి సహకరించిన ఖమ్మం క్యాంప్ కార్యాలయం ఇంచార్జి తుంబూరు దయాకర్ రెడ్డి,కూసుమంచి క్యాంప్ కార్యాలయం ఇంచార్జి భీమిరెడ్డి శ్రీనివాస రెడ్డికి తండా వాసులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జర్పుల నాగేశ్వరావు,వడిత్యా లచ్చిరాం,రాములు,దాసు,లచ్చు, వడిత్యా నాగేశ్వరావు,జర్పుల లక్ష్మణ్,బానోతు శ్రీను,రమేష్, మదీన్,పార్టీ శ్రేణులు,తదితరులు పాల్గొన్నారు.

# వేద పాఠశాలకు కుర్చీలు వితరణ

**వైరా సూర్య ఆర్సి ః**

వైరాలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం వేద పాఠశాల నందు వాసిరెడ్డి యశోద దాతృత్వంతో 10 కుర్చీలను వేద పాఠశాలకు ఈరోజు ఫాస్ట జిల్లా గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ చేతుల మీదుగా అందించారు వేద పాఠశాలలో కుర్చీలు సరిపడా లేని కారణంగా వేద పాఠశాల ఆచార్యులు దుర్భాకుల కుమార శర్మ అవధాని కోరిన విధంగా ఈరోజు అందించామని వాసిరెడ్డి యశోద తెలిపారు భవిష్యత్తులో కూడా వేద పాఠశాలకు కావలసిన మౌలిక సదుపాయాలు కూడా అందజేస్తానని ఈ సందర్భంగా తెలిపారు అనంతరం వాసిరెడ్డి యశోద ను క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో లయన్స్ కంటి హాస్పటల్ నిర్వాహకులు ఉంద్రు శ్యాంబాబు క్లబ్ అధ్యక్షులు వైబుచ్చి రామారావు సెక్రటరీ చెరుకూరి శ్రీనివాసరావు ఘూట్ సభ్యురాలు కన్యదారి హనుమాయమ్మ లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యులు పుతుంబాక ఇంద్రాణి దుర్భాకుల రాధిక కామేశ్వరి వేద పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.



# కుర్నవల్లిలో కన్నుల పండుగగా కార్తీక దీపోత్సవం

**-మహా అన్నదాన కార్యక్రమం**



**తల్లాడ సూర్య మేజర్ న్యూస్:-**

భక్తి,ఆరాధన, ఆధ్యాత్మికతల సమ్మేళనంగా కార్తీక మాస౦లో చివరి సోమవారం రాత్రి శివనామ స్మరణతో, దీపాల వెలుగులతో కార్తీకదీపం కన్నుల పండుగగా జరిగింది. గ్రామంలోని బొడ్రాయి సెంటర్లు లో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని శివలింగం ఆకారంలో 1001 దీపాలను వెలిగించి పూజలు చేశారు. శివలింగము చిత్రం చుట్టూ చేసిన దీపాలంకరణ చూపరలను విశేషంగా ఆకట్టుకుంది. ఈ సందర్భంగా మహిళలు ఆటపాటలతో,కోలాట నృత్యాలతో శివనామ స్మరణ చేశారు. అనంతరం బొడ్రాయి అభివృద్ధి కమిటీ సభ్యులు వచ్చిన భక్తులకు మహ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# మందడి నర్సయ్య గూడెంలో కూరగాయల సంత ప్రారంభం



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...**

మండలంలోని మంగళి తండా గ్రామపం చాయతీ పరిధిలోని మందడినర్సయ్య గూడెంలో కూరగాయల సంతను ఏర్పాటు చేశారు. మంగళవారం సీడీసీ చైర్మన్ యరబోలు సూర్యనారాయణ రెడ్డి, గ్రామస్థులు కలిసి సంతను ప్రారంభించారు. ఈ సందర్భంగా సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ మండల కేంద్రానికి కొంత దూరప్రాంతాలకు వారాంతపు సంత లేకపోవడంతో ప్రజలు కూరగాయలు, నిత్యావసరాలకు వెళ్ళేందుకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రజల కోరిక మేరకు ప్రతి మంగళవారం రోజున వారంతపు సంతను ప్రారంభించామని తెలిపారు.

# ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన ఏడిఏ

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి నవంబర్ 18)కారేపల్లి మండలంలోని ఎరువుల దుకాణాలను వైరా ఏడీఏ తుమ్మలపల్లి కరుణశ్రీ మంగళవారం తనిఖీ నిర్వహించారు. దుకాణాలలోనే ఎరువులు, పురుగుమందుల స్టాకు తో పాటు, విక్రయించిన ఎరువులకు సంబంధించి రికార్డులను పరిశీలించారు. రైతులకు నాణ్యమైన క్రిమిసంహారక మందులు, ఎరువులను అందజేయాలని ఆమె సూచించారు. ప్రస్తుతం యూరియా రైతులకు అందుబాటులో ఉంచేందుకు లైసెన్స్ కలిగి ఉన్న ఎరువుల దుకాణదారులకు కూడా సరఫరా చేస్తున్నట్లు ఆమె తెలిపారు.

## ముత్తగుడెంలో రైతులకు అవగాహనతో పాటు పెసర విత్తనాల పంపిణీ

ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :





ఖమ్మం రూరల్ మండలంలో మంగళవారం ముత్తగుడెం రైతువేదిక నందు రైతులు రైతు నేస్తం కార్యక్రమానికి పాల్గొన్నారు.రైతులకు మీ పంటలో సస్య రక్షణ చర్యలు మరియు ప్రస్తుత పంటల లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు సూచించారు. కార్యక్రమం అనంతరం మధిర MGG385 పెసర విత్తనాలు జాతీయ ఆహార భద్రత మరియు పోషకాహార మిషన్ పథకం కింద రైతులకు అందజేయడం జరిగినది.ఈ కార్యక్రమం లో డి.డి.ఏ. ఎఫ్ టి సి బి.సరిత ,ఏ.డి.ఏ కూసుమంచి సతీష్ ,ఎఫ్.టి.సి .ఏ.వో. అరుణకుమారి, అరుణ జ్యోతి,ఏ.వో ఉమ నగేష్ ,ఏ. ఈ. వో . నజమా, వంశీ,రైతులు పాల్గొన్నారు.

## నీలాద్రిశ్వరుని దర్శించిన డాక్టర్ మట్ట దయానంద్

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.....





కార్తీక మాసం సందర్భంగా నీలాద్రి స్వామి గుడి లో శ్రీ పరమ శివుడు, పార్వతి దేవి కళ్యాణ మహోత్సవంలో వేడుకలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఆలయ చైర్మన్ చీకటి చిన్న నరసింహారావు, ఆలయ ఈఓ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్న మహాప్రసాదాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పెనుబల్లి మండల అధ్యక్షులు పంది వెంకటేశ్వరావు, నీలాద్రి ఈ ఓ, సత్తుపల్లి ఏ ఎం సి చైర్మన్ దోమ ఆనంద్, కల్లూరు ఏఎంసి చైర్మన్ భాగం నీరజ, పెద్దలు పొంగులేటి నరసింహా రెడ్డి, నీలాద్రి ఆలయ చైర్మన్ చీకటి చిన్న నరసింహా రావు, షేక్ కరీముల్లా, చీకటి రామారావు, ఆలయ కమిటీ,సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్గాడె చెన్నారావు, కిసాన్ అధ్యక్షులు కంచర్ల రమేష్, మల్లెల రాజా, సత్తుపల్లి పట్టణం, పెనుబల్లి మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,భక్తులు,ప్రజలు పాల్గొన్నారు.

## క్షీర బందు పథకం ద్వారా ఆర్థిక సాయం



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....

తిరువూరు క్లస్టర్ పరిధిలోని తెలంగాణరాష్ట్రం సుబ్బాయి గూడెం అసోసియేషన్ లో పాడి రైతు ఈడ నాగేశ్వరావ ఇటీవల మృతి చెందారు. కృష్ణా మిల్క్ యూనియన్ అందించే క్షీర బందు పథకం ద్వారా మృతుడు భార్య జయలక్ష్మి కి రూ.50 వేలు చెక్కును సుబ్బాయి గూడెం అసోసియేషన్ అధ్యక్షురాలు గోదారాణి తిరువూరు క్లస్టర్ మేనేజర్ హెచ్ దిలీప్ కుమార్ లు చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపద సమయంలో ఆదుకున్న కృష్ణ మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు, పాలక వర్గ సభ్యులకు మృతుని కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాలక వర్గ సభ్యులు సూపర్వైజర్ జి. గోపిరాజు పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలతో మద్దతు ధర

### -కారేపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం..

సింగరేణి సూర్య మేజర్ న్యూస్



కారేపల్లి నవంబర్18) రైతులకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా మద్దతు ధర లభిస్తుందని తహసిల్దార్ అనంతుల రమేష్, ఏడీఓ తుమ్మలపల్లి కరుణశ్రీ లు అన్నారు. మంగళవారం కారేపల్లిలో ఐకెపి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వారు ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం మద్దతు ధర రూ. 2389 తో సన్న రకాల వడ్లను కొనుగోలు చేస్తుందని, దానికి క్వింటాకు 500 రూపాయల బోనస్ చెల్లిస్తుందన్నారు. రైతులు మధ్య దళారులకు ధాన్యాన్ని విక్రయించి నష్టపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద విక్రయించుకోవాలని కోరారు. ఐకెపి ఆధ్వర్యంలో మాధారం, కారేపల్లి, మాణిక్యారం, సొసైటీ ఆధ్వర్యంలో విశ్వనాథపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీవో మల్లెల రవీంద్రప్రసాద్, ఐకెపి ఏపీఎం పిడమర్తి వెంకటేశ్వర్లు, ఏవో బట్టు అశోక్ కుమార్, కాంగ్రెస్ నాయకులు పగడాల మంజుల, తలారి చంద్రప్రకాష్, ఇమ్మడి తిరుపతిరావు, పొలగాని శ్రీనివాస్, కిలారి అప్పారావు, మల్లెల నాగేశ్వరరావు, దారావత్ వినోద్, హనీఫ్, ఏకెపి సీసీ గౌషియా బేగం, ఏఈఓ ప్రమీల, ధాన్యం కొనుగోలు కేంద్ర నిర్వాహకులు చీకుర్తి సుజాత, నాయిని కళ్యాణ్వేణి స్వరూప, భయ్యా జయ పాల్గొన్నారు.

# గుండెపోటుతో సీనియర్ జర్నలిస్ట్ సాంబశివరావు మృతి

### -నివాళులర్పించిన పలువురు జర్నలిస్ట్ నాయకులు వివిధ పార్టీల నేతలు
### -కామేపల్లిలో భారీగా కొనసాగిన అంతిమయాత్ర

కామేపల్లి సూర్య మేజర్ న్యూస్





సీనియర్ జర్నలిస్టు ముక్తి సాంబశివరావు ( 40) గుండెపోటుతో మృతి చెందారు. కామేపల్లి తన నివాస గృహంలో మంగళవారం తెల్లవారుజామున ఛాతిలో తీవ్రమైన నొప్పి రావడంతో కుటుంబ సభ్యులు వెంటనే ఆసుపత్రికి తరలించే ప్రయత్నం చేశారు కానీ అప్పటికే సాంబశివరావు మృతిచెందారు. సాంబశివరావు పలు మీడియా సంస్థల్లో విలేకరుగా పనిచేశారు. కామేపల్లి మండల వ్యాప్తంగా మంచి గుర్తింపు పొందిన సాంబ హఠాన్మరణం అందర్నీ తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. సౌమ్యుడుగా ఉంటూ అందరితో కలిసిపోయే ఆయన ప్రజా సమస్యలపై స్పందించే వ్యక్తిగా నిలిచాడు. ఆయ అంతిమయాత్ర భారీ ఎత్తున కొనసాగింది.విషయం తెలుసుకున్న ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. టి డబ్ల్యు జేఏఫ్ జిల్లా బాధ్యులు కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, సయ్యద్ ఖదీర్, దువ్వ సాగర్, షేక్ జానీ పాషా, రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రామిరెడ్డి గోపాల్ రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు రామ్ రెడ్డి చరణ్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు రామ్ రెడ్డి కృష్ణారెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, ఇల్లందు మార్కెట్ కమిటీ డైరెక్టర్ బావ్ సింగ్, మాజీ సర్పంచ్ అజ్మీరా రామదాస్, మాజీ ఎంపిటిసి సభ్యులు నల్లమోతు లక్ష్మయ్య,జర్నలిస్ట్ సంఘం నాయకులు కోటగిరి రాము, తెల్లబోయిన రాము, ఎస్కే ఇబ్రహీం, చిలుముల శ్రీనివాస్, కొర్ర గోపి నివాళులర్పించారు.

# వరి కొయ్యలను తగులబెట్టవద్దు... ఏవో వాణి....







కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...

కోతల అనంతరం వరి కొయ్యలను కాల్చవద్దని పొలంలోనే కలయదున్నాలని ఏ.ఓ రామడుగు వాణి అన్నారు. మంగళవారం మండలంలోని కొత్తూరు గ్రామంలో వరి కొయ్యలను తగలబెడుతున్న రైతుల వ్యవసాయ క్షేత్రాలను మండల వ్యవసాయ అధికారులు సందర్శించారు. ఈ సందర్భంగా రైతులకు వరి కొయ్యలను తగలబెట్టడం ద్వారా కలిగే దుష్ప్రభావాలను వివరించారు. వరికొయ్యలను తగలబెట్టడం ద్వారా భూమిలో సేంద్రీయ కర్బన శాతం తగ్గి కొంతకాలానికి భూమి నిస్సారంగా మారుతుందని తెలియజేశారు. ఒక టన్ను వ్యర్థాలను తగలబెట్టడం ద్వారా 60 కిలోలు కార్బన్ మోనాక్సైడ్ మరియు 1400 కిలోల కార్బన్ డయాక్సైడ్ వాతావరణంలో కలిసిపోతుందని తద్వారా వాయు కాలుష్యం విపరీతంగా పెరుగుతుందని తెలియజేశారు. భూమిలో ఉన్న ఉపయోగకరమైన సూక్ష్మజీవులు చనిపోతాయని, భూమిలోని తేమశాతం తగ్గుతు oదని తెలియజేశారు. కావున రైతులందరూ వరి పంట అవశేషాలను తగలబెట్టకుండా భూమిలో కలియదున్నడం వల్ల భూసారం పెరుగుతుందని, భూమికి అవసరమైన పోషకాలు అందుతాయని, సేంద్రియ కర్బన శాతం పెరుగుతుందని తెలియజేశారు. సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ లేదా డీకంపోజర్ల వంటివి ఉపయోగించి భూమిలో కలియదున్నాలని సూచించారు. అనంతరం కొత్తూరులోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి , ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని సూచించారు .ఈ కార్యక్రమంలో పాలేరు క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి ప్రియాంక మరియు రైతులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు సాంబశివరావు మృతికి సంతాపం

**- పలువురు నేతల నివాళి**

**-టీడబ్ల్యూజేఎఫ్ నేతృత్వంలో కుటుంబానికి ఆర్థిక సహాయం**

**-శోకసంద్రమైన కామేపల్లి**



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**

కామేపల్లి మండల కేంద్రంలో మీసేవ నిర్వహిస్తూ... విలేకరిగా పనిచేస్తున్న సీనియర్ జర్నలిస్టు ముక్తి సాంబశివరావు ( 40) గుండెపోటుతో సోమవారం రాత్రి మృతి చెందారు. ఆయన స్వగృహంలో ఉంచిన భౌతిక కాయాన్ని వివిధ పార్టీల నాయకులు, టీడబ్ల్యూజేఎఫ్ నేతలు సందర్శించారు. సాంబశివరావు మృతికి సంతాపం తెలిపారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. తన మీసేవ ద్వారా దాదాపుగా ఉచిత సర్వీస్ అందిస్తూ అందరి తలలో నాలుకలా ఉండే సాంబశివరావు ఆకస్మికంగా మృతి చెందటం స్థానికులను కలచివేసింది. ఆయన మరణ వార్త విన్న వెంటనే జనం భారీగా తరలివచ్చారు.

**టీడబ్ల్యూజేఎఫ్ నేతృత్వంలో రూ.1.30 లక్షల ఆర్థికసాయం**

సాంబశివరావు మరణ వార్త తెలిసిన వెంటనే టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, సయ్యద్ ఖదీర్, దువ్వా సాగర్, జానీపాష ఆయన భౌతిక కాయాన్ని సందర్శించారు. కుటుంబ సభ్యుల్ని పరామర్శించారు. జర్నలిస్ట్ సాంబశివరావు కుటుంబస్థితిగతులను చూసి పలువురు ప్రముఖులతో మాట్లాడి రూ. 1.30 లక్షల ఆర్థిక సహాయం చేయించారు. వారికి కాంగ్రెస్ జిల్లా నాయకులు, రాష్ట్ర అగ్రికల్చర్ అండ్



ఫార్మర్స్ వెల్ఫేర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి, కృష్ణారెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు చరణ్ రెడ్డి, శ్రీనివాస్ తదితరులు సహకరించారు. గిరిజన జర్నలిస్టు కుటుంబానికి అండగా నిలబడిన టీడబ్ల్యూజేఎఫ్ నేతలను అభినందించారు.

**సంతాపం తెలిపిన నేతలు..**

జర్నలిస్ట్ సాంబశివరావు మృతికి పలువురు సంతాపం తెలిపారు. ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఫోన్ చేసి కుటుంబ సభ్యులతో మాట్లాడారు. ఆయనతో పాటు డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, తోటకూరి శివయ్య, ధనియాకుల హన్మంతరావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, ఇల్లందు మార్కెట్ కమిటీ డైరెక్టర్ బావ్ సింగ్, మాజీ సర్పంచ్ అజ్మీరా రామదాస్, మాజీ ఎంపిటిసి సభ్యులు నల్లమోతు లక్ష్మయ్య, జర్నలిస్టులు కోటగిరి రాము, తెల్లబోయిన రాము, కె.గోపి, ఎస్కే ఇబ్రహీం, చిలుముల శ్రీనివాస్ తదితరులు నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.

# అండర్ 17 జిల్లా స్థాయి ఖో ఖో పోటీలు విజయవంతం

**- మొదటి బహుమతి మధిర, ద్వితీయ తృతీయ ఎర్రుపాలెం చింతకాని**

**కల్లూరు నవంబర్ 18 (సూర్య న్యూస్ )**





ఎస్ జి ఎఫ్ పాఠశాలల ఖమ్మం జిల్లా సమైక్య అండర్ 17 ఇయర్స్ ఖో ఖో పోటీలు మంగళవారం కల్లూరు మినీ స్టేడియంలో నిర్వహించారు. ఈ పోటీలకు జిల్లా వ్యాప్తంగా 22 మండల నుండి 264 మంది క్రీడాకారులు,20మంది న్యాయ నిర్ణేతలు పాల్గొన్నారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, కల్లూరు క్రీడల కన్వీనర్ ఎంఈఓ ప్రత్తిపాటి నివేదిత పాల్గొని పోటీలు ప్రారంభించారు. ఈ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మధిర జట్టు మొదటి బహుమతి సాధించారు. ద్వితీయ ,తృతీయ బహుమతులను ఎర్రుపాలెం, చింతకాని మండలాలు సాధించాయి. బహుమతి ప్రధానోత్సవానికి ఆర్యవైశ్య ఖమ్మం జిల్లా మహాసభ అధ్యక్షులు ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పసుమర్తి చందర్రావు పాల్గొని విజేతలకు ట్రోఫీ ,మెడల్స్, బహుమతులు అందజేశారు. దూదిపాళ్ళ యోదిత జ్ఞాపకార్థం క్రీడాకారులకు మెడల్స్, ట్రోఫీలు అందించడం జరిగింది. ఈ క్రీడల్లో పాల్గొన్న క్రీడాకారులకు ఉచిత భోజన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాలల క్రీడల కార్యదర్శి యాస రామారావు, టోర్నమెంట్ నిర్వహణ కార్యదర్శి బోడ బీమా, పసుపులేటి వీరరాఘవయ్య, వ్యాయామ ఉపాధ్యాయులు, వ్యాయామదర్శికులు,ఖో ఖో అసోసియేషన్ సభ్యులు ,సీనియర్ క్రీడాకారులు తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

# నషాముక్త భారత్ కోసం ఏకస్వరం

**-విద్యార్థుల అవగాహన కార్యక్రమం**

**-నషా ముక్త్ భారత్ అభియాన్ అవగాహన కార్యక్రమం**

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:**

స్థానిక ఖమ్మం రూరల్ మండలంలోని ప్రియదర్శిని మహిళలు కళాశాలలోలో నషా ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. యువతలో మత్తు పదార్థాల వినియోగాన్ని పూర్తిగా నిర్మూలించాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని డిస్టిక్ వెల్ఫేర్ ఆఫీసు, సమీకృత శిశు అభివృద్ధి పథకం (ఐసిడిఎస్) ఆధ్వర్యంలో కళాశాల నిర్వాహకులు ప్రారంభించి విద్యార్థులకు మత్తు దుష్ప్రభావాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు.కార్యక్రమాన్ని ప్రారంభించిన చైర్మన్ కాటేపల్లి నవీన్ బాబు మాట్లాడుతూ యువత దేశ అభివృద్ధికి ముఖ్యమైన శక్తి అని, మత్తు పదార్థాల వల్ల భవిష్యత్తు ప్రమాదంలో పడతుందని, ప్రతి విద్యార్థి తన జీవన ప్రయాణంలో 'మత్తుకు నో' అనే భావనను పదిలంగా ఉంచుకోవాలని పిలుపునిచ్చారు.ప్రిన్సిపాల్ గారు మాట్లాడుతూ మత్తు వ్యసనం ఆరోగ్యాన్ని మాత్రమే కాకుండా కుటుంబం, విద్య, సమాజంపై



దుష్ప్రభావాలు చూపుతుందని పేర్కొన్నారు. విద్యార్థులు ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించి బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని సూచించారు.షేక్ సమీరా బేగం, గ్రేడ్ సూపర్వైజర్, ఐసిడిఎస్, డిడబ్ల్యూఓ ఖమ్మం గారు మత్తు నివారణలో అవగాహన, పర్యవేక్షణ, కుటుంబ మద్దతు ఎంత ముఖ్యమో విద్యార్థులకు వివరించారు. అలాగే ప్రభుత్వం అందిస్తున్న పునరావాస సేవలు మరియు హెల్ప్‌లైన్ నంబర్ల గురించి కూడా తెలియజేశారు.

ఈ సందర్భంగా నిపుణులు మత్తు వ్యసనానికి దారి తీసే కారణాలు, నివారణ చర్యలు, సమాజంపై దాని ప్రభావాలను విశదీకరించి విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మానస, కమ్యూనిటీ ఎడ్యుకేటర్, డి డబ్ల్యు ఓ ఖమ్మం, కళాశాల అకాడమిక్ డైరెక్టర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్, అధ్యాపకులు, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# జానపద గీతాల పోటీల్లో ప్రధమ బహుమతి

**- సాధించిన టిజిఎస్డబ్ల్యూఆర్ఎస్ అడవి మల్లెల**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.....**



ఇటీవల ఖమ్మం జిల్లా యువజన, క్రీడల శాఖ వారి ఆధ్వర్యం లో జిల్లా స్థాయి యువజనోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలలో జానపద గీతాల పోటీలో అడవిమల్లెల తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, జూనియర్ కాలేజ్ గర్ల్స్ (టిజిఎస్డబ్ల్యూ ఆర్ఎస్) కళాశాలకు చెందిన విద్యార్థినులు జానపద బృంద గీతాల పోటీలో ప్రథమ బహుమతిని సాధించారు. అనంతరం రాష్ట్ర స్థాయి యువజనోత్సవాలకు ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ విజయ కుమారి ఒక ప్రకటనలో తెలియజేసారు.మ్యూజిక్ టీచర్ డా.యం. ప్రసన్న ఈ బృందానికి శిక్షణ ఇచ్చారు.విద్యార్థినులను ప్రిన్సిపల్, కళాశాల అధ్యాపక బృందం అభినందించారు.

# సాధారణ ప్రసవాలు పెరిగేలా వైద్యాధికారులు చర్యలు తీసుకోవాలి...

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**-మెరుగైన సేవలతో ప్రభుత్వ వైద్యం పట్ల నమ్మకం కలిగించాలి**

**-ఆసుపత్రులకు అవసరమైన పరికరాలపై ప్రతిపాదనలు అందించాలి**

**-జిల్లా వైద్య అధికారులతో సాధారణ ప్రసవాల పెంపు, ఆసుపత్రుల పనితీరుపై సమీక్షించిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**





మెరుగైన సేవలతో ప్రభుత్వ వైద్యం పట్ల నమ్మకం కలిగించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ చాంబర్ నందు సాధారణ ప్రసవాల పెంపు, ఆసుపత్రుల పనితీరుపై అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తో కలిసి వైద్యాధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఆసుపత్రుల పనితీరు మెరుగుతోనే ప్రభుత్వ వైద్యం పట్ల ప్రజలకు నమ్మకం కలుగుతుందని అన్నారు. తిరుమలాయపాలెం, నేలకొండపల్లి ఆసుపత్రులలో సాధారణ ప్రసవాలు పెంచడానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఆశా కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ గర్భిణీ మహిళలను ఎప్పటికప్పుడు ఫాలోఅప్ చేయాలని, ప్రభుత్వ ఆసుపత్రులలో ఉన్న వసతులను వినియోగించుకుంటూ ప్రసవాల సంఖ్య పెంచాలని అన్నారు. ప్రతి ఆసుపత్రి పరిధిలో పి.హెచ్.సి. వైద్యాధికారులతో వెంటనే సమావేశం నిర్వహించాలని, ప్రతి ఏరియాలో ఆ నెల ఎన్ని ప్రసవాలు జరిగే అవకాశం ఉంటుందో వివరాలు మన దగ్గర అందుబాటులో ఉండాలని అన్నారు. ప్రజలు మన ఆసుపత్రి వైద్యం కోసం రావాలంటే మన పట్ల ఉన్న నమ్మకంతోనే మన పని తీరు తెలుస్తుందని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ఎక్కువ ప్రసవాలు జరగాలని, ఆ దిశగా వైద్యాధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. గైనకాలజిస్ట్ ల అవసరం మేరకు అవుట్ సోర్సింగ్ పద్దతిని ఇంటర్వ్యూ నిర్వహించి స్టాఫ్ ను నియమించుకోవాలని తెలిపారు. సాధారణ కాన్పులు, ప్రసూతి తర్వాత పుట్టిన పిల్లలకు వచ్చే సమస్యల పరిష్కారం కోసం అవసరమైన ఇతర పరికరాల స్థితిగతులపై నివేదిక సమర్పించాలని అన్నారు. ఆసుపత్రి నుంచి చేసిన రిఫరెన్స్ ఫాలో అప్ చేయాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల నుండి ఎట్టి పరిస్థితుల్లో ప్రైవేటు ఆసుపత్రులకు రిఫర్ చేయడానికి వీలులేదని అన్నారు. పెండింగ్ ఉన్న ఆస్పత్రి భవన నిర్మాణ పనులు పూర్తి చేసి, కావలసిన వైద్యపరికరాలు, మౌళిక సదుపాయాలు ఏర్పరచుకొని ప్రారంభోత్సవాలకు సిద్దం చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రామారావు, డిసిహెచ్ఎస్ డాక్టర్ రాజశేఖర్, వైద్యాధికారులు, పాల్గొన్నారు.

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com



భద్రాద్రి కొత్తగూడెం
బుధవారం 19 నవంబర్ 2025

## పత్తి రైతును ఆదుకోవడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం చెందాయి

- పత్తి పంటకు మద్దతు ధర కల్పించాలని బిఆర్ఎస్ డిమాండ్
- ఖమ్మం వ్యవసాయ మార్కెట్ వద్ద బిఆర్ఎస్ పార్టీ ఆందోళన
- ఆందోళనలో పాల్గొన్న వైరా మాజీ ఎమ్మెల్యే బానోత్ చంద్రావతి

11లో

## ఇది ముమ్మాటికీ బూటకువు ఎన్ కౌంటరే




- ఏక పక్షంగా కాల్చి చంపారు
- కేంద్రం నరహత్యలకు పాల్పడుతోంది
- ఈ ఎన్ కౌంటర్లపై న్యాయవిచారణ జరపాలి
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



**కొత్తగూడెం,సూర్య(మేజర్ న్యూస్)** మావోయిస్టు కేంద్రమిటీ సభ్యుడు మాడవి హిడ్మాతో పాటు మరో ఐదు గురిది ముమ్మాటికీ బూటకపు ఎన్ కౌంటరే అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్ఎ కూనంనేని సాంబశివరావు అన్నారు. మంగళవారం స్థానిక సిపిఐ కార్యాలయం శేషగిరి భవన్లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎన్ కౌంటర్ల పేరుతో నరహత్యలకు పాల్పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. మిగతా 8లో




## స్క్రాప్ పేరుతో రిక్షాలు మాయం



### నిబంధనలకు విరుద్ధంగా వాహనాల అమ్మకాలు?
### ఒక్కొక్కటిగా వెలుగులోకి

**మణుగూరు ఆర్ సి,సూర్య(మేజర్ న్యూస్)** మణుగూరు మున్సిపాలిటీలో అక్రమాలు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి. మరమ్మత్తుల పేరుతో మూలనపడ్డ వాహనాలకు ఉండాల్సిన బ్యాటరీలు కొందరు మాయం చేస్తే మరికొందరు స్క్రాప్ పేరుతో నిబంధనలకు విరుద్ధంగా పాత మూడు చక్రాల సైకిళ్లను మాయం చేశారనే విమర్శలు వినిపిస్తున్నాయి.రిపేరు వచ్చిన వాహనాల్లో బ్యాటరీలే కాదు అందులోని విలువైన సామాన్లు కూడా మాయమౌతున్నాయి.కొన్ని వాహనాలు టైర్లు పంచర్ అయినా కూడా వాటిని తిరిగి మరమ్మత్తులు చేసే సమయం లేకపోవడం పలు విమర్శలకు తావిస్తోంది. చిన్న చిన్న మరమ్మత్తులు చేస్తే పనిచేసే వాహనాలను నిర్లక్ష్యంగా వదిలేసి తుప్పుపట్టి ఎందుకూ పనికిరాకుండా స్క్రాప్ దశకు చేరుతున్నాయి. మిగతా 10లో




### అవినీతి ఆక్రమార్కుడు..లంచాధికారి..
## యాకూబ్ పాషా పాపం పండింది

### ఏసీబీకి చిక్కిన ఇల్లందు సివిల్ సప్లై శాఖలోని అవినీతి తిమింగలం

- రెండుసార్లు ఏసీబీకి చిక్కి ఒకసారి సస్పెండ్ అయిన తీరు మార్చుకొని యాకూబ్ పాషా
- ఉద్యోగం ఇల్లందులో ఉండేది హైదరాబాదులో
- రేషన్ డీలర్లను బెదిరిస్తూ నెలవారిగా డబ్బులు వసూలు
- ముడుపులు ముడితే నామమాత్రపు కేసులు నామమాత్రపు తనిఖీలు
- సివిల్ సప్లై అధికారి యాకూబ్ పాషా అవినీతి అక్రమాలపై సూర్య ప్రత్యేక కథనం

మిగతా 9లో





## ప్రజలభాగస్వామ్యంతో శతవసంతోత్సవాలాను జయప్రదం చేద్దాం

- ఇంటింటి ప్రచారం ముమ్మరంగా చేపట్టాలి
- 21న భద్రాద్రి జిల్లాకు రాష్ట్ర ప్రచార జాతాలు
- యువతను చైతన్యవంతం చేసేవిధంగా జనసేవాదళ్ క్యాంపులు నిర్వహించాలి
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా

**కొత్తగూడెం,సూర్య(మేజర్ న్యూస్)** ప్రజలభాగస్వామ్యంతో సిపిఐ శాతవాసంతోత్సవాలను, డిసెంబర్ 26న ఖమ్మం నగరంలో జరిగే భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సిపిఐ జిల్లా కార్యాలయం 'శేషగిరిభవన్'లో మంగళవారం జరిగిన కొత్తగూడెం టౌన్, మిగతా 8లో



## దుమ్ము బారి నుండి ప్రజలకు ఉపశమనం

• ఎట్టకేలకు సమస్య పరిష్కారం

**అశ్వారావుపేట టౌన్, సూర్య (మేజర్ న్యూస్)**

ఆశ్వారావుపేట పట్టణంలో గత రెండు సంవత్సరాలుగా కొనసాగుతున్న రోడ్డు విస్తరణ, సెంట్రల్ లైటింగ్ మరియు డ్రైనేజీ పనులు చివరకు ముగింపు దశకు చేరుకున్నాయి. ఈ పనుల వలన దుమ్ము ధూళి, రహదారి దుస్థితి కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అనేకసార్లు స్థానికులు స్వచ్ఛందంగా రాస్తా రోకో నిర్వహించి తమ ఆవేదన వెలిబుచ్చారు. ప్రధాన మార్కెట్ ప్రాంతంలో వ్యాపార వర్గాలు కూడా సమస్యలను ఎదుర్కొన్నాయి.రహదారి పనులు పూర్తికాకపోవడంతో వాహనాల రాకపోకల సమయంలో రాళ్లు ఎగిరి దుకాణాల అద్దాలు దెబ్బతినడంతో వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో, పట్టణంలో రోడ్డు పనులు వేగవంతంగా పూర్తి చేయాలని కాంగ్రెస్ నాయకులు జూపల్లి రమేష్, జూపల్లి ప్రమోద్ అధికారులతో మాట్లాడి సూచనలు, సలహాలు ఇచ్చారు. దీంతో అధికారులు తక్షణమే బీటీ పనులను ప్రారంభించగా, స్థానికులు ఉపశమనం పొందుతున్నారు. పట్టణ ప్రజలు ఈ పరిణామాన్ని స్వాగతిస్తూ, పనులను నాణ్యతతో పూర్తి చేయాలని కోరుతున్నారు.



## అత్యంత వైభవంగా శివపార్వతుల కళ్యాణం..

.-కళ్యాణం అనంతరం మహా అన్నదానం ...

**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)**

మండల కేంద్రంలోని ప్రముఖ శైవా క్షేత్రం శ్రీ భ్రమరాంబ సమేత మల్లిఖార్జున స్వామి ఆలయంలో మంగళవారం కార్తీక మాస శివరాత్రి పురస్కరించుకొని శివపార్వతుల కళ్యాణం ఆలయ అర్చకులు సత్యనారాయణ శర్మ అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ చైర్మన్ మల్లెల నరసింహారావు తలంబ్రాలు, మేనేజర్ పాకల వెంకటరమణ పట్టు వస్త్రాలను స్వామివారికి అందజేశారు. ఆలయం శివనామస్మరణతో మారు మోగింది.. స్వామివారి కళ్యాణం తిలకించేందుకు సుదీర ప్రాంతాల భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. కన్యదాతలుగా బాలాజీ ఆలయ మాజీ ధర్మకర్త చిలుకూరి ఉపేందర్ రెడ్డి దంపతులు, బసవచారి, శ్రీనివాస రావు లు వ్యవహరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బాలాజీ ఆలయ మాజీ పాలకమండలి చైర్మన్ వనమా గాంధీ–భారత దంపతులు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఆలయానికి చేసిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ సిబ్బంది ఏర్పాటు చేశారు.



### లైఫ్ సర్టిఫికెట్ల కేంద్రాన్ని ప్రారంభించిన

# భద్రాచలం ఎస్‌టీఓటి, సుభద్ర

**భద్రాచలం ఆర్ సీ, సూర్య (మేజర్ న్యూస్ )**




రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులు 2026వ సంవత్సరం కు సంబంధించిన లైఫ్ సర్టిఫికెట్లు 2025 నవంబరు నుండి 2026 ఫిబ్రవరి వరకు రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లు భద్రాచలం ఎస్ టి ఓ పరిధిలోని వారు తప్పనిసరిగా లైఫ్ సర్టిఫికెట్లు ఆన్లైన్ ద్వారా పంపించాలని భద్రాచం ఎస్టీవో సుభద్ర ఓ ప్రకటన విడుదల చేశారు. నవంబర్ నుండే ఫిబ్రవరి వరకు ప్రతి సంవత్సరం లైఫ్ సర్టిఫికెట్లు ఇస్తున్నప్పటికీ ఇంకను లైఫ్ సర్టిఫికెట్లు ఇవ్వవలసిన సమయం గడిచిపోయిన ఇవ్వని వారి సంఖ్య అధికంగా ఉంది. వారి పెన్షన్లు ఈనెల ఆఖరి నెలలో తీసుకునే అవకాశం ఉండదు కనుక 2025 నవంబర్ నుండి ఇచ్చినవారు పెన్షన్లను తీసుకునే అవకాశం ఉందని తెలిపారు.ఈ నేపథ్యంలో లైఫ్ సర్టిఫికెట్లు ఆన్లైన్ ద్వారా పంపించే రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంతి ఉద్యోగులకు ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ కార్యాలయం పాత ఎల్ఐసి ఆఫీసు ఎదురుగా గల ఆల్ పెన్షనర్స్ కార్యాలయంలో కేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది.. ఈ కేంద్రానికి వచ్చు నప్పుడు ఆధార కార్డు, పి. పి.ఓ. ఐ డి నెంబర్. పెన్షన్ బ్యాంకు లో జమ అయినట్టు వచ్చిన మెసేజ్, సెల్ ఫోన్ కార్యాలయంకు వచ్చే సమయంలో తప్పనిసరిగా తమ వెంట తీసుకురావలని ఆ సంఘం డివిజన్ అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు, సంఘం అధ్యక్షులు నాగభూషణం, ప్రధాన కార్యదర్శి కె ఎస్ ఎల్ వి ప్రసాద్ కోశాధికారి డి, కృష్ణమూర్తి ఒక ప్రకటనలో కోరారు. అనంతరం భద్రాచలం ఎస్టీవో సుభద్రను శాలోతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు చంద్ర సుబ్బయ్య చౌదరి, ఎస్ రాజబాబు, టి, శివప్రసాద్, మాదిరెడ్డి రామ్మోహనరావు. బి రాజు. దుర్గాప్రసాద్ తిరుమల రావు పామరాజు నాళం సత్య నారాయణ తదితరులు పాల్గొన్నారు..

## నిరుపేదలు నిర్మించుకున్న ఇల్లు

# తొలగించటం అమానుషం : కట్రం స్వామి దొర




**అశ్వారావుపేట టౌన్ సూర్య (మేజర్ న్యూస్ )**

అశ్వారావుపేట లో గత రెండు సంవత్సరాల క్రితం ప్రభుత్వ భూమిలో నిరుపేదలు నివాసం ఉంటున్నారు కానీ ప్రభుత్వ అధికారుల పోలీసుల సహాయంతో నిర్మాణాలను కూల్చి వేయడం అమానుషం అని టీడీపి నియోజకవర్గ ఇన్చార్జి కట్రం స్వామి పేర్కొన్నారు. మంగళవారం జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఏ ప్రభుత్వం అయినా కూడు, గుడ్డ,నీడ, అని ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చేటప్పుడు ప్రజలకు హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి చేయుటకు ప్రభుత్వ స్థలాలు తీసుకుంటామని చెప్పేసి కూల్చి వేయడం బాధాకరం. ఆ ప్రజల మనోవేదన ఎలా ఉంటుందో ఆ ప్రజలకే తెలుసు కానీ ఇక్కడ ఉన్నటువంటి రెవెన్యూ అధికారులు పేదలు, నిరుపేదలు, కడు పేదలు అనే మీ రికార్డు లో ప్రభుత్వ అధికారుల దగ్గర ఉంటుంది.కానీ పెరుగుతున్న జనాభా ప్రకారం నిరుపేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలి. ప్రభుత్వాలు ప్రజలకు ఏం మేలు చేస్తుందని ప్రజలు చర్చించుకుంటున్నారు. కూల్చివేయబడినటువంటి స్థలాలలో నిరుపేదలైతే ఎవరైతే అర్హులు ఉన్నారో వారికి పరోక్షంగా నివాసాలు కల్పించాలని తెలుగు దేశం పార్టీ డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నార్లపాటి శ్రీనివాసరావు, పట్టణ అధ్యక్షులు అంకుల్ వెంకటేశ్వరరావు, మామిడిపల్లి వెంకటేశ్వరరావు, యువ నాయకులు బొడ్డుపాటి ఉదయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఇది ముమ్మాటికీ బూటకపు ఎన్ కౌంటరే

(మొదటిపేజీ తరువాయి)




అసలు ఎన్ కౌంటర్ అంటే ఇరు పక్షాలు ఎదురెదురుగా కాల్చుకునేది అని,కానీ ప్రస్తుతం హిడ్మా ఎన్ కౌంటర్ చూస్తుంటే వారిని పట్టుకుని తెచ్చి కాల్చి చంపినట్లుగా ఉందని, దానికి కట్టుకథ అల్లి ఎన్ కౌంటర్ అనే అందమైన పేరు పెడుతున్నారని మండిపడ్డారు. శాంతి చర్చల ద్వారా సమస్యను పరిష్కరించుకునే అవకాశం ఉన్నప్పటికీ పంతం పట్టి మరీ కాల్చి చంపుతున్నారని, 2026 మార్చి నెలాఖరు నాటికి మావోయిజాన్ని లేకుండా చేస్తామని చెప్పిన మోడిషాలు వారి చెప్పిన మాటకు సార్థకత చేకూరేలా ప్రవర్తిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఎన్ కౌంటర్ పాటు ఇప్పటి వరకు చోటు చేసుకున్న వలు ఎన్ కౌంటర్లపై న్యాయవిచారణ జరిపించి న్యాయ వ్యవస్థపై ప్రజలకు నమ్మకం కలిగేలా చేయాలని డిమాండ్ చేశారు. బూటకపు ఎన్ కౌంటర్లు చేస్తూ దేశంలో భయానక వాతావరణాన్ని సృష్టించడం సరైంది కాదని, ఎవరు తప్పు చేసినా చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటే మంచిదే కాదనీ, ఏక పక్షంగా వ్యవహరిస్తూ కనీస అవకాశం ఇవ్వకుండా చేయడం మంచిపద్ధతి కాదన్నారు. దేశంలో బిజెపి అరాచక పాలన సాగిస్తోంది, గత పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు మొట్టికాయ వేశారని, బిహార్ ఎన్నికల్లో ఓట్ల గల్లంతుకు పాల్పడటంతో పాటు అయినవారి ఓట్లను కలుపుకుని విజయ సాధించినట్లు చెప్పుకుంటున్నారని, ప్రజలు అన్నీ గమనిస్తూనే ఉన్నారని, ఇది జంగిల్ రాజ్ పరిపాలనలా ఉందని యద్దేవా చేశారు. ఇప్పటికైనా బూటకపు ఎన్ కౌంటర్లు, మత గర్షణలకు, మతాలు, కులాల పేరుతో విభజనలకు స్వస్తి వలికి దేశంలో శాంతియుత వాతావరణాన్ని నెలకొల్పాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు నరిగంటి శ్రీనివాస్, జి వీరస్వామి, చంద్ర నరేంద్ర, వంట్టికొండ మల్లికార్జునరావు, గుండెపిన్ని వెంకటేశ్వరరావు, వంగా వెంకట్, రత్నకుమారి, నాగుల్ మీరా తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల భాగస్వామ్యంతో శతవసంతోత్సవాలాను జయప్రదం చేద్దాం

(మొదటిపేజీ తరువాయి)



సుజాతనగర్, జూలూరుపాడు, చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి మండలాల పరిధిలోని జిల్లా కార్యవర్గ సభ్యులు, కార్యదర్శులు, జిల్లా సమితి సభ్యులు, ముఖ్యుల సమావేశానికి అయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. సిపిఐ వంద సంవత్సారాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా జాతీయ స్థాయి ముగింపు వేడుకలు, బహిరంగ సభ ఖమ్మం నగరం వేడుకవుతోందని, అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న బహిరంగ సభకు జిల్లా నుంచి లక్ష మందిని తరలించేందుకు విస్తృతంగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. వందేళ్లుగా పేద, బడుగు, బహీన వర్గాలకు, రైతులకు, కార్మికవర్గానికి సిపిఐ అందిస్తున్న సేవలు, ప్రజా పోరాటాలను ప్రజలకు వివరించేవిధంగా ముమ్మరంగా ఇంటింటి ప్రచారం నిర్వహించాలని సూచించారు. ఖమ్మం నగరంలో ఐదు లక్షల మందితో బహిరంగ సభ నిర్వహించబోతున్నట్లు, 40దేశాలకు చెందిన కమ్యూనిస్టు ప్రతినిధులు పాల్గొంటున్నారని సాబీర్ పాషా తెలిపారు. ఆదిలాబాద్ జిల్లా జోడేఘాట్లో ప్రారంభమైన రెండు రాష్ట్ర ప్రచార జాతాలు ఈ నెల 21న జిల్లాలో ప్రవేశిస్తాయని, జిల్లాలోని పలు మండలాల్లో ఈ ప్రచారజాతాల ద్వారా ప్రచారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బహిరంగ సభ సందర్బంగా జిల్లా వ్యాపితంగా పది కేంద్రాల్లో జనసేవాదళ్ శిక్షణా శిబిరాలు నిర్వహిస్తున్నామని, మూడు వేల మంది యువకులను జనసేవాదళంగా సిద్ధంచేస్తున్నామని తెలిపారు. సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్, చంద్ర నరేంద్రకుమార్, గనిగళ్ల వీరాస్వామి, వాసిరెడ్డి మురళి, కంచర్ల జమలయ్య, కందుల భాస్కర్, భూక్యా దస్రు, ఎస్ కె ఫహీమ్, మండల కార్యదర్శులు గుండెపిన్ని వెంకటేశ్వర్ రావు, దీటి లక్ష్మీపతి, కొమారి హన్మంతరావు పాల్గొన్నారు.

# పసుమర్తి సాయి చరిష్మాను ప్రశంసించిన మంత్రి పొంగులేటి..

**ఇల్లందు ఆర్ సీ, సూర్య (మేజర్ న్యూస్)**

స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో గత రెండున్నర సంవత్సరాలు గా పనిచేస్తూ రోగులకు ఉత్తమ సేవలు అందిస్తున్న డాక్టర్ పసుమర్తి సాయి చరిష్మా ను రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అభినందించారు. విధి నిర్వహణలో బాధ్యతాయుతంగా పనిచేస్త గతంలో కూడా చరిష్మా పలువురి ప్రశంసలను అందుకున్నారు. రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఆదివారం ఇల్లందు పర్యటనలో ప్రభుత్వ వైద్యశాల లో ఒక కార్యక్రమంలో పాల్గొని అక్కడ ఏర్పాటుచేసిన సభ, సమావేశంలో డాక్టర్ చరిష్మాను ప్రశంసాపత్రంతో ప్రశంసించారు. మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, ఐటిడిఎ పి ఓరాహుల్ , డి సి హెచ్ ఎస్ డాక్టర్ రవి బాబు, వైద్యశాల సూపర్డెంట్ డాక్టర్ హర్షవర్ధన్, ఆర్ ఎం. ఓ లు రామ్ నివాస్ , వైద్యశాల వైద్యులు డాక్టర్ చరిష్మాకు ప్రశంస పత్రం అందజేసే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో వైద్య విధాన పరిషత్ వైద్యశాలలో జిల్లా అధికారి డి సి హెచ్ ఎస్ డాక్టర్ రవిబాబు , ఇల్లందు ప్రభుత్వ వైద్యశాల లో



పనిచేస్తున్న వైద్యుల పనితీరు బేశుగ్గా ఉందని అన్నారు. సూపర్ డేండెంట్ డాక్టర్ హర్షవర్ధన్ ను, గైనకాలజిస్ట్ సింధూను సౌకర్యాలను గురించి అడిగి తెలుసుకున్నారు.

# అవినీతి ఆక్రమార్కుడు..లంచాధికారి..యాకూబ్ పాషా పాపం పండింది

- ఏసీబీకి చిక్కిన ఇల్లందు సివిల్ సప్లై శాఖలోని అవినీతి తిమింగలం
- రెండుసార్లు ఏసీబీకి చిక్కి ఒకసారి సస్పెండ్ అయిన తీరు మార్చుకొని యాకూబ్ పాషా
- ఉద్యోగం ఇల్లందులో ఉండేది హైదరాబాదులో
- రేషన్ డీలర్లను బెదిరిస్తూ నెలవారిగా డబ్బులు వసూలు
- ముడుపులు ముడితే నామమాత్రపు కేసులు నామమాత్రపు తనిఖీలు
- సివిల్ సప్లై అధికారి యాకూబ్ పాషా అవినీతి అక్రమాలపై సూర్య ప్రత్యేక కథనం

**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్):**

ప్రభుత్వ ఉద్యోగులుగా తమవిధులను సక్రమంగా నిర్వహించాల్సిన అధికారులు లంచాధికారులుగా మారిపోతున్నారు. లక్షల రూపాయలు వేతనాలు పొందుతూ అదిచాలదని అక్రమార్జనకు ఒడికడుతూ కోట్లకు పరిగెత్తుతున్నారు. పైఅధికారులను మచ్చిక చేసుకుని దొరలాగా తిరిగినప్పటికీ అప్పుడప్పుడు దొరికిపోయి దొంగలవుతున్నారు. ఇందుకు ఇల్లందు, టేకులపల్లి మండలాలలో సివిల్ సప్లై అధికారిగాగా విధులు నిర్వహిస్తూ ఓరేషన్ డీలర్ వద్దనుండి మధ్యవర్తుల ద్వారా లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన యాకూబ్ పాషాను ఉదాహరణగా తీసుకోవచ్చు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందులో మధ్యవర్తి ద్వారా రేషన్ డీలర్ నుండి 30వేల రూపాయలు లంచం తీసుకుంటూ సివిల్ సప్లై అధికారితో పాటు మరో ఇద్దరు సోమవారం ఏసీబీకి చిక్కారు. ఇల్లందు, టేకులపల్లి మండలాల సివిల్ సప్లై అధికారిగా బాధ్యతలు నిర్వహిస్తున్న డిటి యాకూబ్ పాషా ఇల్లందులోని



ఓచౌక దుకాణ డీలర్ను 30వేల రూపాయలు డిమాండ్ చేసి గత కొన్నిరోజులుగా మధ్యవర్తుల ద్వారా ఒత్తిడి తీసుకొస్తూ ఇబ్బందిలకు గురిచేశాడు. డిటి యాకూబ్ పాషా ఇల్లందు మండల రేషన్ షాప్ అసోసియేషన్ అధ్యక్షుడు శబరీస్ ను మధ్యవర్తిగా నియమించుకొని డబ్బులు వసూలు చేసేటువంటి ప్రక్రియ ప్రారంభిస్తున్నాడు. ఇదేక్రమంలో యాకూబ్ పాషా ఆదేశాల మేరకు సివిల్ సప్లై టెక్నీషియన్ అసిస్టెంట్ విజయ్ రీసెంట్ డీలర్ అసోసియేషన్ అధ్యక్షులు శబరిస్ తోటి డీలర్ను డబ్బుల కోసం గత కొన్నిరోజులుగా ఒత్తిడి చేస్తున్నారు. ఈ నేపథ్యంలో బాధిత డీలర్ ఏసీబీని ఆశ్రయించగా ఏసీబీ అధికారులు రంగంలోకి దిగి శబరిస్కు డీలర్ డబ్బులు ఇస్తుండగా రెడ్ హ్యాండుగా పట్టుకున్నారు. దీంతో సివిల్ సప్లై అధికారి యాకూబ్ పాషతోపాటు శబరిస్ను, టెక్నీషి అసిస్టెంట్ విజయ్లను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. సివిల్ సప్లై అధికారి యాకుబ్ పాషా 2011లో ఖమ్మం జిల్లా, కొనిజర్లలో ఏసీబీకి చిక్కాడు. 2014లో అవినీతికి పాల్పడినందున సస్పెండ్ అయ్యాడు. అయినా ఆయన తీరులో మార్పులేదు. యాకూబ్ పాషా తను ఉండేది హైదరాబాదులో విధులు నిర్వహించేది మాత్రం ఇల్లందులో అత్తగారింటికి వచ్చినట్టు అప్పుడప్పుడు విధుల నిర్వహణ పేరుతో ఇల్లందుకు వచ్చివెళ్తాడు. డీలర్ల నుండి డబ్బులు వసూలు చేసేందుకే హైదరాబాదు నుండి ఇల్లందుకు వస్తాడని ఆరోపణలు ఉన్నాయి. అక్రమార్చనే ధ్యేయంగా విధులు నిర్వహిస్తున్నాడు. తనను ఎవరు ఏమి చేయలేరన్న ధీమాతో ఉన్నాడు. తనకు రాజకీయ నాయకుల అండ ఉన్నదని చెప్పుకుంటూ అప్పుడప్పుడు విధులకు హాజరవుతున్నాడు. విధినిర్వహణలో నిర్లిప్తతను ప్రదర్శిస్తున్నా బాధ్యతారహిత్యంగా వ్యవహరిస్తున్నా యాకూబ్ పాషాను పట్టించుకునే నాధుడే లేడు. ఫలితంగా నేనే రాజును నేనే మంత్రిని అన్నచందంగా వ్యవహరిస్తున్నాడు. ముడుపులు తీసుకుని నామమాత్రపు తనిఖీలు చేస్తూ అవినీతికి దార్లు వేస్తున్నాడు. అవినీతికి అక్రమాలకు పాల్పడిన వారిని శిక్షించాల్సిన అధికారి తానే ఒక అవినీతిపరుడుగా మారడం గమనార్హం. ప్రభుత్వం పంపిణీ చేసే రేషన్ బియ్యాన్ని పేదలకు సక్రమంగా అందించవలసిన బాధ్యతను మరిచిపోయి దొంగల మారాడు. చిన్న పొరపాటు జరిగిన రేషన్ డీలర్లపై కేసులు నమోదు చేస్తానని బెదిరిస్తూ డబ్బులు దండుకుంటున్నాడు. రేషన్ డీలర్లు డబ్బులు ఇస్తే నామమాత్రపు కేసులతో సరిపెడుతున్నాడు. ఎలాంటి పొరపాట్లు జరగకపోయినా ప్రతిడీలర్ నుండి నెలకు పదివేల రూపాయల చొప్పున వసూలు చేస్తున్నట్టు ప్రచారం జరుగుతుంది. డీలర్ల చెవులు పిండిమరీ డబ్బులు వసూలు చేస్తున్నాడని ఆరోపణ ఉంది. డబ్బులు ఇవ్వలేని పరిస్థితిలో డీలర్లు ఉన్నప్పటికీ ఒత్తిడికి గురిచేసి లంచాలు పొందుతున్నాడు. అంతేగాక అధికారి యాకుబ్ పాష పరిధిలో ఉన్నటువంటి



పెట్రోల్ బంకులు, గ్యాస్, రేషన్ మిల్లులు నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్నప్పటికీ పట్టించుకునే పాపానపోలేదు. పెట్రోల్ బంకులలో నిబంధనల ప్రకారం బాత్రూములు ఉండాలి. వాహనాలకు గాలి నింపే మిషన్లో ఉండాలి, వాటర్ సౌకర్యం ఉండాలి. అదేవిధంగా గ్యాస్ సరఫరా ఇష్టారాజ్యంగా విక్రయాలు జరుపుతున్నారు. అధిక రేట్లకు విక్రయిస్తున్నారు. రేషన్ మిల్లులు పొల్యూషన్ ఇతర సమస్యలు ఎదగలుగుతున్నాయి. ఇలా సివిల్ సప్లై అధికారి పరిధిలో ఉన్నటువంటి సంస్థలపై ఏలాంటి పర్యవేక్షణ లేదు. ఆయా సంస్థలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయి. ఇంత అవినీతికి పాల్పడుతూ ప్రజాపంపిణీ వ్యవస్థను నిర్వీర్యం చేయటంలో తన పాత్రను పోషిస్తున్న యాకూబ్ పాషాను ఉద్యోగం నుండి పూర్తిగా తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

# పేదలకు ఉచిత గ్యాస్ కనెక్షన్ అందిస్తున్న కేంద్ర బిజెపి ప్రభుత్వం

- ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకాన్ని ప్రజలు సద్వి నియోగం చేసుకోండి
- కట్టెల పొయ్యి పొగ నుంచి మహిళలకు విముక్తి:
- మండల అధ్యక్షులు భూక్యా రమేష్



జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)
కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు భూక్యా రమేష్ కోరారు.ఈ పథకం ద్వారా పేద కుటుంబాలకు ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలకు వంట ఇంధనాన్ని (ఎల్ పి జి )అందించడమే ప్రధాన మంత్రి ఉజ్వల యోజన పథకం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు.ఈ పథకం ద్వారా ప్రతి పేదవారికి ఉచిత గ్యాస్ కనెక్షన్లు అందించాలనే ఉద్దేశంతో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రతిష్టాత్మకంగా రెండవసారి ఈ యొక్క పథకాన్ని ప్రారంభించారని తెలిపారు.ఉజ్వల యోజన పథకంతో కట్టెల పొయ్యి పొగ నుండి మహిళలకు విముక్తి కలిగించాలనే కేంద్ర ప్రభుత్వం దృఢ సంకల్పంతో ప్రవేశపెట్టిన్నారు. జూలూరుపాడు మండలంలోని కొత్తగా రేషన్ కార్డు పొందిన,అర్హులైన ప్రతి కుటుంబం ప్రధాన మంత్రి ఉజ్వల యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని జూలూరుపాడు మండల బీజేపీ అధ్యక్షుడు భూక్యా రమేష్ కోరారు.





# మహిళల చట్టాలపై అవగాహన ఉండాలి

- భరోసా సెంటర్ ఎస్ఐ చల్లా అరుణ

కొత్తగూడెం క్రైమ్, సూర్య (మేజర్ న్యూస్)
మహిళలకు సంబంధించిన చట్టాలు, భద్రతా చర్యలపై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరమని భరోసా సెంటర్ ఎస్సై చల్లా అరుణ స్పష్టం చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఐడీఓసీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆమె మాట్లాడారు. భరోసా సెంటర్ ద్వారా అందిస్తున్న సేవలు, పోక్సో చట్టం ప్రాముఖ్యత, సోషల్ మీడియా, మొబైల్ ఫోన్ వినియోగంలో పాటించాల్సిన జాగ్రత్తలు, పిల్లలపై తల్లిదండ్రుల పర్యవేక్షణ వంటి అంశాలపై ఆమె వివరంగా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో భరోసా బృందానికి చెందిన కో–ఆర్డినేటర్ రేణుక, లీగల్ సపోర్ట్ పర్సన్ శిరీష, సభ్యులు అంబిక, రమాదేవి, మల్టీ పర్పస్ హెల్త్ వర్కర్ సంధ్యారాణి, రిసెప్షనిస్ట్ అనూష తమ తమ శాఖల్లో అందిస్తున్న సేవలను వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యారోగ్య అధికారి డాక్టర్ ప్రసాద్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారిణి అనురాధ, మహిళ, శిశు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారులు, సఖి సిబ్బంది, మహిళా సాధికారికత కేంద్రం సిబ్బంది, ఆశా వర్కర్లు, మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు సహా మొత్తం 250 మంది పాల్గొన్నారు.



# డ్రగ్స్ మత్తు పానీయాలపై విద్యార్థులకు అవగాహన

ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)
నిషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని జడ్.పి.హెచ్.ఎస్ విద్యార్థులకు డ్రగ్స్, మత్తు పానీయాలు, వంటి వాటి వల్ల కలిగే దుష్ప్రభావాలు గురించి డాక్టర్ వైద్యాధికారి రేవంత్ విద్యార్థులకు వివరంగా వివరించారు.తదనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, ఎంఈఓ కొమరం శాంతారావు, ఉపాధ్యాయులు వీరన్న, వైద్య సిబ్బంది ఇన్చార్జి సూపర్వైజర్ నరేష్, ఏఎన్ఎం సుగుణ,డిఈఓ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# పిడిఎస్‌యు జిల్లా కమిటీ ఎన్నిక

- జిల్లా అధ్యక్షులుగా వీరభద్రం.. కార్యదర్శిగా శివ ప్రశాంత్
- 15 మందితో నూతన కమిటీ ఎన్నిక



మణుగూరు ఆర్ సి,సూర్య(మేజర్ న్యూస్)
పిడిఎస్ యు జిల్లా నూతన కమిటీని మంగళవారం మణుగూరులో ఎన్నుకున్నారు. పట్టణ కేంద్రంలో బత్తుల వెంకటేశ్వరరావు నగర్లో జరిగిన ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్ యూ) 23వ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహాసభలలో 15 మందితో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు పి డి ఎస్ యూ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వి తెలిపారు. ఉపాధ్యక్షులుగా బి. సాయి, సహాయ కార్యదర్శిగా బి నరేందర్, కోశాధికారిగా సిహెచ్. స్పందన ఎన్నికైనట్లు తెలిపారు. నూతన కమిటీ భవిష్యత్తులో మహాసభ తీసుకున్న పలు కర్తవ్యాల అమలుకు పనిచేస్తుందని అన్నారు. జిల్లా మహాసభకు జిల్లాలోని అన్ని మండలాల నుండి 124 మంది ప్రతినిధులు హాజరయ్యారనీ, తమ మండలాల్లోని విద్యారంగ సమస్యలపై చర్చించారనీ వాటి పరిష్కారానికి పలు తీర్మానాలు చేసినట్లు తెలిపారు. నూతన కమిటీకి పార్థు,తరుణ్, గణేష్, శ్రావణి, అఖిల్,రామ్ చరణ్,శ్రావణ్ ప్రేమ్ ఎన్నికైనట్లు తెలిపారు. మహాసభలో పలు జిల్లా, రాష్ట్ర విద్యారంగ సమస్యలపై తీర్మానాలు చేసారు. రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న 9 వేల కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ తక్షణమే విడుదల చేయాలని..వసతి గృహాల విద్యార్థుల డైట్ బిల్లులు, కాస్మోటిక్ చార్జీలు వెంటనే విడుదల చేయాలని..రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, అధ్యాపక, నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలని..రాష్ట్రంలో రెగ్యులర్ ఎంఈఓ, డిప్యూటీ డిఇఓ,డీఈఓ పోస్టులను భర్తీ చేయాలని.. జిల్లాలో గిరిజన యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని తీర్మానించారు. 23వ మహాసభ నిర్వహణకు సహకరించిన మణుగూరు ప్రాంత ఉపాధ్యాయులు, అధ్యాపకులు, మేధావులు, ప్రజాసంఘాల నాయకులు, ప్రైవేట్, ప్రభుత్వ విద్యాసంస్థల యాజమాన్యాలకు అభినందనలు తెలియజేశారు.

# స్క్రాప్ పేరుతో రిక్షాలు మాయం

(మొదటిపేజీ తరువాయి)

రిపేర్లు వచ్చిన వాహనాలు కొన్నింటిని మున్సిపాలిటీ కార్యాలయం వద్దకు కూడా చేరకుండానే కొన్ని వాహనాలు మాయమైనట్లు ప్రచారం జరుగుతోంది. మున్సిపల్ కార్యాలయం చుట్టూ ప్రహరీగోడ గేట్లు అన్నీ పకడ్బందీగానే ఉన్నప్పటికీ వాహనాల యొక్క బ్యాటరీలు,విలువైన సామాన్లు ఎలా మాయమౌతున్నాయో మరి. మణుగూరు మున్సిపాలిటీలో ఇప్పుడున్న ఆటోల స్థానంలో ఇంతకుముందు మూడు చక్రాల సైకిల్ రిక్షాలు ఉండేవి.కొద్దిరోజులు సైకిల్ రిక్షాలు మున్సిపల్ కార్యాలయం లోనే ఉండేవి.సడెన్ గా అవి కనిపించడంలేదు.ప్రభుత్వ కార్యాలయంలో ఉండే స్క్రాప్ బయటకు పోవాలన్నా..అధికారుల అనుమతి పత్రాలు ఉండాలి.వేలం వేయాలన్న ప్రకటన ఇచ్చి వేలంపాట నిర్వహించాలి.కానీ ఎటువంటి నిబంధనలు పాటించకుండానే అన్నీ మాయమైనాయి.

# బాల్యవివాహాలు భవిష్యత్తుకు అడ్డంకులు

- బాల్యవివాహ నిర్మూలనపై ప్రచారం
- సింగరేణి హైస్కూలులో గోడపత్రిక ఆవిష్కరణ



మణుగూరు ఆర్ సి,సూర్య(మేజర్ న్యూస్)
జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశాల మేరకు మణుగూరు మండలంలోని సింగరేణి హైస్కూల్లో బాల్యవివాహాల నిర్మూలన కోసం వందరోజుల ప్రచార ఉద్యమ గోడపత్రికను ప్రధానోపాధ్యాయురాలు ఆర్. కళ్యాణి ఆవిష్కరించారు. కార్యక్రమం యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ (ఎయిడ్) స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించగా, ఎన్జీవో ప్రతినిధులు సి.ఎస్.ఎం. నాగులజ్యోతి పాల్గొన్నారు.అనంతరం ప్రధానోపాధ్యాయురాలు ఆర్. కళ్యాణి మాట్లాడుతూ,భద్రాద్రి జిల్లాను బాల్యవివాహ రహిత జిల్లాగా మార్చాలనే కలెక్టర్ జితేష్ వి. పాటిల్ లక్ష్యాన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. బాల్యవివాహాలు ఆడపిల్లల భవిష్యత్తుకు అడ్డంకులుగా మారుతున్నాయనీ, విద్యతోనే వారికి శక్తి సామర్థ్యాలు పెరుగుతాయని పేర్కొన్నారు. బాల్యవివాహాలకు పాల్పడిన వారు లేదా సహకరించినవారు చట్టపరమైన శిక్షలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరిస్తూ, పిల్లల సమస్యల కోసం 24 గంటల చైల్డ్ లైన్ 1098 కు ఫోన్ చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మస్తాన్ ,వెంకన్న పాల్గొన్నారు.



# నేటి నుండి ఇల్లందులో ఊర్సే షరీఫ్ ఉత్సవాలు ప్రారంభం

- 19న సందల్, 20న పట్టణంలో భారీ జులుష్

**ఇల్లందు ఆర్ సి సూర్య (మేజర్ న్యూస్)**



ఇల్లందు సమీపంలోని సత్యనారాయణపురం అడవిలో గత 45 సంవత్సరాలుగా అత్యంత వైభవపేతంగా నిర్వహిస్తున్న హజరత్ నాగుల్ మీరా మౌలా చాన్ దర్గా షరీఫ్ ఉత్సవాలు నేటి నుండి ప్రారంభమవుతాయి. వేలాది మంది హాజరయ్యే ఈ వేడుకలకు నిర్వాహకులు అన్ని హంగులతో దర్గా ప్రాంతాన్ని అతి సుందరంగా తీర్చిదిద్దారు. దర్గా మాలిక్ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో వందలాది మంది భక్తులు స్వచ్ఛందంగా సేవ చేయడానికి ముందుకు రావడం గమనార్హం. అదేవిధంగా 20వ తేదీ ఉదయం ఎనిమిది గంటలకు థోనెంబర్ బస్తి హజ్రత్ ఖాసీం దులహా దర్గా వద్ద నుండి పెద్ద ఎత్తున జులుష్ బయలుదేరుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ జులూస్ లో చూపరులను ఆకట్టుకునే విధంగా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన మౌలాలు విన్యాసాలను ప్రదర్శిస్తారు. అదేవిధంగా కార్తీక మాసం కాబట్టి అయ్యప్ప భక్తులు ఈ జులుసులో పాల్గొని అయ్యప్ప స్వామి కీర్తనలను ఆలపిస్తారు. కోయ డప్పు డాన్సులు, కోలాటాలు, గుర్రపు బగ్గీలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి. అదేరోజు సాయంత్రం సలామి, ఖ వాలి ప్రోగ్రాం ను నిర్వాహకులు ఏర్పాటు చేస్తారు. దర్గాకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలవకుండా నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేస్తారు.



# అశ్వారావుపేటలో నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం

**అశ్వారావుపేటటౌన్ సూర్య (మేజర్ న్యూస్ )**

మత్తు పదార్థాల వాడకాన్ని నిర్మూలించేందుకు అశ్వారావుపేట మున్సిపాలిటీ ఆధ్వర్యంలో నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే శారీరక, మానసిక, సామాజిక నష్టాలను అధికారులు వివరించారు.అదే విధంగా 14446 టోల్ ఫ్రీ నంబర్ ద్వారా సహాయం పొందే విధానాన్ని తెలియజేశారు. అనంతరం విద్యార్థులతో మత్తు పదార్థాలకు దూరంగా ఉండే ప్రతిజ్ఞ చేయించి, అవగాహన ర్యాలీని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట మున్సిపల్ కమిషనర్ బి. నాగరాజు, మెప్మా సిబ్బంది, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. అధికారులు నషా ముక్త్ భారత్ లక్ష్యసాధనలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు.

# పత్తి రైతును ఆదుకోవడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం చెందాయి

- పత్తి పంటకు మద్దతు ధర కల్పించాలని బిఆర్ఎస్ డిమాండ్
- ఖమ్మం వ్యవసాయ మార్కెట్ వద్ద బిఆర్ఎస్ పార్టీ ఆందోళన
- ఆందోళనలో పాల్గొన్న వైరా మాజీ ఎమ్మెల్యే బానోత్ చంద్రావతి

**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)**



రాష్ట్ర పత్తి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని వైరా నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బానోత్ చంద్రావతి ఆరోపించారు.మంగళవారం ఖమ్మం వ్యవసాయ మార్కెట్ లో పత్తి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని బిఆర్ఎస్ పార్టీ చేపట్టిన ఆందోళన కార్యక్రమంలో చంద్రావతి పాల్గొన్నారు.బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు తొ ఖమ్మం పత్తి మార్కెట్ లో బిఆర్ఎస్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఎంఎల్సీ తాత మధు,రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర,మాజీ ఎమ్మెల్యేలు కందాల ఉపేందర్ రెడ్డి, సండ్ర వెంకటవీరయ్య,మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు లతో కలిసి చంద్రావతి ఆందోళన నిర్వహించారు.చంద్రావతి మాట్లాడుతూ పత్తి రైతుకు మద్దతు ధర ప్రకటించడం పత్తి కొనుగోలు చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలం చెందాయన్నారు.రైతులు ఆర్థికంగా నిలదొక్కుకుంటేనే దేశ ఆర్థిక పరిస్థితి బాగుంటుందని,రైతు నష్టపోతే దేశం అభివృద్ధి లో ముందుకు వెళ్ళదని పేర్కొన్నారు.ఆరుగాలం కష్టాలను ఎదుర్కొని రైతులు పండించిన పంటకు కనీస మద్దతు ధర లభించకపోతే రైతాంగం కుదేలవుతుందని తెలిపారు.రైతుల నుంచి పత్తిని మద్దతు ధరకు కొనుగోలు చెయ్యాలని,సిసిఐ కార్పొరేషన్ నిబంధనలు రైతులకు అనుకూలంగా సవరించాలని,పారదర్శకంగా గ్రేడింగ్ అమలు చేసేంతవరకు బిఆర్ఎస్ పార్టీ పోరాటం ఆగదని చంద్రావతి తెలిపారు.తేమ పేరుతో కోతలు విధించవద్దని అన్నారు.పత్తి కొనుగోలు సీసీఐ అధికారుల పర్యవేక్షణలో జరగాలని,ఆ దిశగా ప్రభుత్వం దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు.రైతులు పండించిన పంటకు మద్దతు ధర కల్పించడమే వారికి ఇచ్చే గౌరవమని చంద్రావతి పేర్కొన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా పత్తి రైతులకు మద్దతు ధర ప్రకటించే వరకు బిఆర్ఎస్ పార్టీ పోరాటం కొనసాగిస్తుందనిమాజీ ఎమ్మెల్యే బానోత్ చంద్రావతి తెలిపారు.

# డ్రగ్స్ రహిత తెలంగాణ నిర్మాణంలో విద్యార్థులు, యువత కీలకం

- గుండాల సి. ఐ. లోడిగ రవీందర్

**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)**



డ్రగ్స్ రహిత తెలంగాణ నిర్మాణంలో విద్యార్థులు, యువత పాత్ర కీలకమని గుండాల సీఐ లోడిగ రవీందర్ అన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మంగళవారం మండల కేంద్రంలోని గురుకుల కళాశాల లో నషా ముక్తా భారత్ అభియాన్ ఐదేళ్ల పూర్తి అయిన సందర్భంగా మాదకద్రవ్యాల దుర్వినియోగానికి వ్యతిరేకంగా విద్యార్థులతో సామూహిక ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి, ముఖ్యంగా ప్రతి పోలీసు, యాంటీ నార్కోటిక్ డ్రగ్ వారియర్ గా పనిచేయాలని పిలుపునిచ్చారు. మాదకద్రవ్యాలు యువత భవిష్యత్తును నాశనం చేస్తున్నాయని యువత గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల బారిన పడితే భవిష్యత్తు అంధకారం అవుతుందని ఈ అలవాటు వ్యసనంగా మరి వ్యక్తిగత ఆరోగ్యం మాత్రమే కాదు కుటుంబం, సమాజం మొత్తాన్ని దెబ్బ తీస్తుందని యువత భవిష్యత్తు కోసం అందరూ కలిసికట్టుగా పోరాడాలని అన్నారు. పోలీస్ విభాగం మాదకద్రవ్యాల వ్యాప్తిని అరికట్టడంలో కఠిన చర్యలు తీసుకుంటుందని తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనను గమనిస్తూ వారిలో అవగాహన కల్పించాలని తెలిపారు. డ్రగ్స్ బారిన పడిన, రవాణా చేస్తున్న, అమ్మిన అట్టి వ్యక్తుల సమాచారం లోకల్ పోలీసులకు లేదా డయల్ 100 కి లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1908 కి సమాచారం ఇవ్వాలని ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని అన్నారు. ప్రస్తుతం ప్రతి పోలీసు, యువత సైబర్ వారియర్గా పనిచేస్తున్నారని ఇకనుండి యాంటీ నార్కోటిక్ డ్రగ్ వారియర్ గా పనిచేయాలని పిలుపునిచ్చారు. డ్రగ్స్ ఫ్రీ తెలంగాణ కొరకు ప్రజలంతా పాటుపడాలని కోరారు.మాదకద్రవ్యాల నివారణలో పోలీసు–ప్రజా భాగస్వామ్యం కీలకమని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ నారాయణ నాయక్,వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సురేష్, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందు సబ్ జైల్ ను సందర్శించిన రాష్ట్ర జైల్ల శాఖ అధికారిని సౌమ్య మిశ్రా

- ఖైదీల లో మార్పు, సత్ప్రవర్తన కోసం జైళ్ల శాఖ కృషి

**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)**



తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ ప్రిజన్స్ మరియు కరెక్షనల్ సర్వీసెస్ అధికారిని డాక్టర్ సౌమ్య మిశ్రా మంగళవారం నాడు స్థానిక సబ్ జైలును సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె సబ్ జైల్ రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం సూర్య దినపత్రిక ప్రతినిధులతో మాట్లాడుతూ రిమాండ్ ఖైదులతోపాటు శిక్ష అనుభవిస్తున్న ఖైదీలకు వివిధ పనులలో వారికి ఉన్న అనుభవాన్ని బట్టి పనులు చూపించడం జరుగుతున్నదని అన్నారు. ముఖ్యంగా వడ్రంగి, హార్డ్వేర్, కన్స్ట్రక్షన్ పనులతో పాటు తేనెటీగల పెంపకం లో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని , అంతేకాకుండా వృత్తిపరమైన వివిధ కోర్సుల్లో కూడా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. జైలుకు వచ్చిన కొత్తలో వేలిముద్ర వేసిన వారు శిక్ష పూర్తి చేసుకుని ఇంటికి వెళ్లే సమయంలో సంతకం పెట్టి వెళ్తున్నారని అన్నారు. ఇలా వారికి చదువు నేర్పించే బృహత్తర కార్యాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నామని, ఖైదీలు శిక్ష పూర్తి చేసుకొని జైలు నుండి విడుదలై ఇంటికి వెళ్లే సమయంలో చదువుకొని వెళ్తున్నందుకు చాలా సంతోషంగా ఉందని మిశ్రా అన్నారు.శిక్ష కాలంలో వివిధ పనులు చేసి ఖైదీలు సంపాదించిన పైకాన్ని వారి అభ్యర్థన మేరకు కుటుంబ సభ్యులకు పంపడం కూడా జరుగుతున్నదని అన్నారు. ఇటీవల జైల్ శిక్ష అనుభవించి ఇండ్లకు వెళ్లిన 500 మంది ఖైదీలకు జీవనోపాధి కోసం సంస్థ నిర్వహించే పెట్రోల్ బంకుల్లో ఉద్యోగాలు ఇచ్చామని ఆమె తెలిపారు.పదవ తరగతి వరకు చదువుకొని ఇంటర్, డిగ్రీ ఇతర చదువులు చదవాలని ఉత్సాహంగా ఉన్న ఖైదీలకు జైలు నుండే అంబేద్కర్ యూనివర్సిటీ వారిద్వారా ఉన్నత చదువులు చదువుకునే అవకాశం ప్రభుత్వం కల్పించిందని ఆమె అన్నారు.శిక్ష కాలంలో సత్ప్రవర్తన కలిగిన ఖైదీలను 2024 లో 253 మందిని విడుదల చేశామని అందులో 35 మంది మహిళ ఖైదీలు కూడా ఉన్నట్లు వరంగల్ జైళ్ల శాఖ ఐజి మురళి బాబు తెలిపారు. ఇల్లందు సబ్ జైలు సందర్శన లో ఉభయ ఖమ్మం జిల్లా జైల్ల శాఖ అధికారి శ్రీధర్, ఇల్లందు సబ్ జైల్ అధికారి ఎన్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలో రైతులకు అన్నీ కష్టాలే

- ఇంతవరకు అధికారులు పంట నష్టాన్ని అంచనా వేయలేదు
- గ్రామ పంచాయతీలలో పారిశుద్ధ్యం లోపించింది
- స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ సత్తా చూపిస్తాం...
- మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ హరిసింగ్ నాయక్



**ఇల్లందు సూర్య ఆర్సి ( మేజర్ న్యూస్)-**
రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో నియోజకవర్గ రైతులకు అన్ని కష్టాలే వచ్చి పడ్డాయని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే హరిప్రియ అన్నారు. మంగళవారం నాడు జెకె కాలనీ నూతన టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో హరిప్రియ మాట్లాడారు. అధిక వర్షాలతో రైతన్నలకు పంట నష్టం జరిగిన ఇంతవరకు అధికారులు అంచనా వేసి ప్రభుత్వానికి సమర్పించలేదని ఆమె అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికలను వాయిదా వేస్తుండటంతో గ్రామాల్లో పారిశుధ్యం లోపించి ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారని అన్నారు. చెత్తను తీసుకు వెళ్లే ట్రాక్టర్లకు కనీసం డీజిల్ పోయించే దిక్కు లేదని, దీంతో గ్రామాల్లోని వీధులన్నీ దుర్గంధపూరితంగా తయారయ్యాయని ఆమె దుయ్యబట్టారు. కాంగ్రెస్ మాటలు నమ్మి ప్రజలు అనేక విధాల మోసపోయారని,బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించే వరకు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించవద్దని సూచించారు. రైతులు పండించిన పంటను అమ్ముకుందామని మార్కెఫెడ్ వద్దకు వెళ్తే తీసుకోవడం లేదని, దీంతో బయట మార్కెట్లో విక్రయించి నష్టపోతున్నారని ఆమె అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వంలో మిర్చికి 25వేలు, పత్తికి 11 నుండి 12 వేలు మద్దతు ధరను ఇచ్చి సీసీఐలో పంటను తీసుకునే విధంగా ఏర్పాటు చేశామని అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో రైతులకు పంట పెట్టుబడి కూడా రావడంలేదని, జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నప్పటికీ రైతులు కన్నీళ్లు పెట్టే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. నియోజకవర్గానికి సీతారామ ప్రాజెక్టు నీటిని తెప్పించడంలో ప్రభుత్వం విఫలమైపోయిందని, కొందరి స్వార్థానికి సీతారామ ప్రాజెక్ట్ బలి అయిపోయిందని అన్నారు. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న వంద పడకల ఆసుపత్రిని కెసిఆర్, హరీష్ రావు లు మంజూరు చేశారని, ఎలాంటి అవినీతి అక్రమాలకు తావివ్వకుండా త్వరితగతిన హాస్పిటల్ నిర్మాణాన్ని పూర్తి చేయాలని అన్నారు. అదేవిధంగా రూ11.30 కోట్ల వ్యయంతో ఇల్లందుకు ఐటిఐ మంజూరు చేయించామని, స్థానిక ఎమ్మెల్యే చొరవ తీసుకొని ఐటిఐ పనులు ప్రారంభమయ్యేలా కృషి చేయాలని ఆమె కోరారు. ఇల్లందు పార్టీ వ్యవహారాలను అధిష్టాన వర్గంతో చర్చించి త్వరలోనే అందరం కలిసి పనిచేసేలా నిర్ణయం తీసుకుంటామని ఆమె అన్నారు. ఈ సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు సిలువెరి సత్యనారాయణ, మండల అధ్యక్షులు శీలం రమేష్, మాజీ వైస్ దాస్యం ప్రమోద్ కుమార్, ఉద్యమ నాయకులు దేవీలాల్, మాజీ కౌన్సిలర్లు జెకె శ్రీను, చీమల సుజాత, మహిళ నాయకురాలు ధనలక్ష్మి, రేణుక, కొక్కు సరిత, నాయకులు ఘాజి,హరి ప్రసాద్ యాదవ్, నీలం రాజశేఖర్, గిన్నారపు రాజేష్, లక్ష్మీ నరసయ్య, పోశం, బజారు సత్యనారాయణ, కావేటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## జేబీఎస్ పాఠశాలను సందర్శించిన మున్సిపల్ కమిషనర్

**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)**
ఇల్లందు పట్టణంలోని జేబీఎస్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఇల్లందు మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ మంగళవారం ఉదయం సందర్శించారు. ఈ మేరకు పాఠశాల పరిసర ప్రాంతాలను పాఠశాల ఉపాధ్యాయులు, ఇంచార్జి హెచ్చెం లలితలతో కలిసి క్షుణ్ణంగా పరిశీలించడం జరిగింది. పాఠశాలలో క్రీడా మైదానము బాగోలేదని, బాత్రూంలను శుభ్రం చేయించాలని, కోతుల బెడదలను నివారించాలని కోరారు. అదేవిధంగా పిచ్చిమొక్కలను తొలగించాలని పాఠశాల మూసివేసిన అనంతరం రాత్రిసమయంలో కొందరు ఆకతాయిలు పాఠశాలలోకి ప్రవేశించి మద్యం సేవిస్తున్నారని, పోలీస్ శాఖ వారిచే పెట్రోలింగ్ చేయించాలని ఇంచార్జి హెచ్చెం లలిత కమిషనర్ దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించిన కమిషనర్ సమస్యలను పరిష్కరిస్తానని హామీనివ్వడం జరిగింది. చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు లలిత, పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ కవిత, వెంకన్న, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రానికి స్థలం కేటాయించడం అభినందనీయం



**బూర్గంపాడు సూర్య (మేజర్ న్యూస్)**
మోరంపల్లి బంజర గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రానికి స్థలాన్ని కేటాయించేందుకు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కృషి అభినందనీయమని ఆదర్శ రైతు గాదె నర్సిరెడ్డి అన్నారు.మంగళవారం జరిగిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించే కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడుతూ మోరంపల్లి బంజర గ్రామంలో దాన్యం కొనుగోలు కేంద్రానికి స్థలం లేక రైతులు రోడ్ల పైన, పొలాల వద్ద ధాన్యాన్ని ఆరబెట్టుకేందుకు నానా అవస్థలు పడుతున్నామని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు దృష్టికి తీసుకు వెళ్లడంతో వెంటనే స్పందించి జిల్లా కలెక్టర్ తో మాట్లాడి జింకల గూడెం గ్రామంలోని సీతారామ ప్రాజెక్టు కాలువ పక్కన ధాన్యం కొనుగోలు కేంద్రానికి స్థలాన్ని కేటాయించడం జరిగిందన్నారు. అంతేకాకుండా మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన పాయం వెంకటేశ్వర్లు ప్రజా సమస్యల పరిష్కారంలో శక్తి వంచన లేకుండా పనిచేస్తున్నారని తెలిపారు

# విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు అందించడమే ప్రభుత్వ లక్ష్యం..

- అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జారే ఆదినారాయణ...





**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)**
కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు వారికి ఉజ్వలమైన భవిష్యత్తు కొరకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ నాణ్యమైన మెనూ అందిస్తున్నారని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే మండల కేంద్రంలో విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అన్నదైవం ప్రాజెక్టులో జిల్లా మత్స్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చెప పిల్లల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని సుమారు 1 లక్ష 81 వేల 500 పిల్లలను పంపిణీ చేశారు. రైతు వేదికలో జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో 30 శాతం రాయితీతో వరి విత్తనాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. మహాత్మ జ్యోతిబాపూలే డిగ్రీ వెనుకబడిన తరగతుల గురుకులంలో నూతనంగా నిర్మించిన తరగతి గదులను ప్రారంభించారు. శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో స్వచ్ఛభారత్ మిషన్ గ్రామీణ్ సామూహిక మరుగు దొడ్ల సముదాయం లో భాగంగా నిర్మించిన మరుగుదొడ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో విద్యకు మొదటి ప్రాధాన్యత ఇస్తూ విద్యార్థుల భవిష్యత్తుకు ప్రభుత్వం ద్వారా అన్ని సహాయ సహకారాలు అందిస్తున్నామని, విద్యార్థులు విద్యతో పాటు ఆటల్లో రాణించాలన్నారు. ఉచిత చేప పిల్లల ద్వారా మత్స్యకారులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, అన్న దైవం ప్రాజెక్టుని శుభ్రపరచాలని, అవసరమైన నిధులను త్వరలో విడుదల చేద్దాం అన్నారు. రైతులకు మేలు రకమైన ధాన్యం విత్తనాలను 30 శాతం రాయితీతో అందిస్తుందని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి ఇతియాజ్ అహ్మద్ ఖాన్, ఖమ్మం జిల్లా బీసీ సంక్షేమ గురుకుల ప్రాంతీయ సమన్వయధికారి సిహెచ్ రాంబాబు, తహశీల్దార్ గంట ప్రతాప్, ఎంపీడీవో కావూరి మహాలక్ష్మి ఎంపీఓ షేక్ షబ్నా, మండల వ్యవసాయ శాఖ అధికారి అనూష,, ఆలయ మేనేజర్ పాకల వెంకటరమణ, గురుకులం ప్రిన్సిపాల్ షేక్ బురాన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వనమా గాంధీ యువజన అధ్యక్షులు వేముల నరేష్ బాబు, జిల్లా నాయకులు వేముల రమణ , పర్సా వెంకటేశ్వరావు, మత్స్యశాఖ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు , కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.



## కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోండి

- రైతుల పంటలు నమోదు చేసుకున్న రైతులు కేంద్రంలో విక్రయించాలి
- ఏవో అనిల్ కుమార్, కోప రేటివ్ చైర్మన్ రామయ్య

**ఆళ్లపల్లి సూర్య (మేజర్ న్యూస్ )**
ఉమ్మడి గుండాల మండలం పిఏ సీఎస్ ఆధ్వర్యంలో ఆళ్లపల్లి మండల కేంద్రంలోని మంగళ వారం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని వ్యవసాయ అధికారి అనిల్ కుమార్ కోఆపరేటివ్ చైర్మన్ గొగ్గల రామయ్య,ఆర్ఐ రామయ్య చేతుల మీదుగా ప్రారంభించారు. తదనంతరం వారు మాట్లాడుతూ... ఎకరానికి 24 కింటాల చొప్పున కొనుగోలు కేంద్రంలో విక్రయించా లని,మొక్కజొన్న తేమ 14% తప్పకుండా ఉండాలని అప్పుడే అమౌంటు చెల్లించడం జరుగు తుందని రెండు వారాల లోపు నేరుగా రైతుల ఖాతాలో జమ అవు తుందని తెలిపారు.ఈ కార్యక్ర మంలో సీఈవో రాంబాబు, ఇన్చార్జి సీఈవో సయ్యద్ పాష, ఏఈఓ వంశీ, కాంగ్రెస్ కో ప్రచార కమిటీ అధ్యక్షుడు వాసం శ్రీకాంత్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రేసు ఎల్లయ్య,తాళ్లపల్లి వెంకన్న, కోపరేట్ డైరెక్టర్ సయ్యద్ ఆఫీజు,సుధాకర్ ఆదం తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలో రైతులకు పెద్దపీట

- రైతు ఆర్థికంగా అభివృద్ధి చెందడమే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యం
- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



**బూర్గంపాడు సూర్య (మేజర్ న్యూస్)**
కాంగ్రెస్ పాలనలో రైతులకు పెద్దపీట వేసిందని, రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందడమే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యమని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు.బూర్గంపాడు మండలం మోరంపల్లి బంజర గ్రామంలో ఏర్పా చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పినపాక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. సింగిల్‌విండో, ఐకేపీ ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకుని మద్దతు ధర పొందాలని ఆయన తెలిపారు. సన్నవ డ్లకు క్వింటాకు రూ. 500 బోనస్ చెల్లిస్తామని, ఎవరూ ఆందోళన చెంద వద్దని ఆయన పేర్కొన్నారు. ధాన్యంలో తరుగు పేరుతో కోతలు లేకుండా చివరి గింజవరకు ధాన్యం కొనుగోలు చేస్తామని ఆయన పేర్కొన్నారు. కొనుగోలు చేసిన ధాన్యానికి 48 గంటల్లో రైతులకు డబ్బులు చెల్లించేలా చర్య లు చేపట్టినట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వం ప్రకటించిన మేరకు ధాన్యంలో తేమ శాతం ఉండేలా రైతులు చూసు కోవాలని ఆయన తెలిపారు. రైతుకు అండగా ఉంటానని, ఏ చిన్న సమస్య తలెత్తినా ఫోన్ చేస్తే స్పందిస్తానని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఏడిఏ తాతారా వు, ఎంపీడీవో జమలా రెడ్డి, తహశీల్దార్ కేఆర్ కే వి ప్రసాద్, మండల వ్యవసాయ శాఖ అధికారి శంకర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి, మండల ముఖ్య నాయకు లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**20 లక్షలతో నిర్మించిన సిసి రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే :**
20 లక్షల రూపాయల అంచనా వ్యయంతో బూర్గంపాడు మండలంలో గల గ్రామాలలో ని ర్మించిన సిసి రోడ్లను పినపాక ఎమ్మెల్యేపాయం వెంకటేశ్వర్లు ప్రారంభించారు. బూర్గంపాడు మండలం గ్రామపంచా యతీ పరిధిలో గల గౌత మీపురం కాలనీ, నాగినేని ప్రోలు, రెడ్డిపాలెం గ్రామాలలో నిర్మించిన 20 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్లను ప్రా రంభించి ఆయన మాట్లాడారు.ఈ కార్యక్రమం లో తహశీల్దార్ ప్రసాద్, ఎంపీడీవో జమలా రె డ్డి, పి ఆర్ డిఈ వెంకటేశ్వర్లు, పిఆర్ ఏఈ చా రి, ప్రభుత్వాధికారులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి, మండల ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



### మా గ్రామానికి..మౌలిక వసతులు

## కల్పించండి.. మహా ప్రభో..

**చింతకుంట గిరిజనుల ఆవేదన బూర్గంపాడు సూర్య (మేజర్ న్యూస్)**
బూర్గంపాడు మండలం మోతే పంచాయితీ పరిధిలోని చింత కుంట గ్రామానికి చెందిన గిరి జనులు మా గ్రామానికి మౌలిక వసతులు క ల్పించాలని మంగళ వారం జిల్లా కలెక్టర్ ఆఫీస్ లో ఫిర్యాదు చేశారు. మా గ్రామానికి కనీసం రో డ్డు సౌకర్యం కరెంటు మంచినీళ్లు చిన్నపిల్లల కు బడి లేవని పేర్కొన్నారు. గత 30 సంవ త్స రాలుగా ఇక్కడే ఉంటున్నా మని,మమ్మల్ని ఎవ రు పట్టించుకో వడం లేదని, కనీసం ఏదైనా జ బ్బు చేసిన గర్భిణీ స్త్రీలు హాస్పిటల్ కి వెళ్ళా లంటే అంబులెన్స్ కూడా వచ్చే పరిస్థితి లేదని వారు పేర్కొన్నారు.గత ఎనిమిది సంవత్స రాల క్రితం ఒక బాలింత మార్గం మధ్యలోనే చని పో యిందని, ఇప్ప టివరకు వైద్యం అందుకు సు మారు 8 మంది మార్గం మధ్యలోనే చనిపో యారని గ్రామస్తులు తెలిపారు. ప్రభుత్వం నుం డి కావ లసిన హక్కులు మొత్తం ఆధార్ కార్డు కులం సర్టిఫికెట్ ఓటర్ ఐడి జాబ్ కార్డ్ అన్ని క లిగి ఉన్నా మని,ఏ పాపం చేశామని అధికారు లు నిర్లక్ష్యం ఎందుకు చేస్తున్నారో అర్థం కావ డం లేదని, మేము ఆదివాసి గిరిజనుల అయి నందుకే మమ్ములను ఎవరూ పట్టించుకో వటం లేదని వారు పేర్కొన్నారు. ఇప్పటికైనా అధికా రులు ప్రజాప్రతి నిధులు కలుగజేసుకొని మ మ్ము లను కాపాడాలని వారు కోరారు .ఈ కార్య క్రమంలో చింతకుంట ఆదివాసి గిరిజనులు పాల్గొన్నారు.

# గ్రీన్ గ్రాడ్యుయేషన్ సెర్మని







**అశ్వారావుపేట టౌన్ సూర్య (మేజర్ న్యూస్)**
ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ని స్థానిక వ్యవసాయ కళాశాలలో గ్రీన్ గ్రాడ్యుయేషన్ సెర్మని అనే వినూత్న కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం వ్యవసాయ విశ్వవిద్యాలయం లో ఈ సంవత్సరంలోనే నూతనంగా ప్రారంభించారు. పర్యావరణ పరిరక్షణకు గుర్తుగా నిర్వహించే ప్రత్యేక కార్యక్రమం. పర్యావరణ హితంగా, ప్రకృతిని కాపాడే బాధ్యతలో, విద్యార్థుల్లో హరిత స్ఫూర్తిని పెంపొందించడం కోసం విశ్వవిద్యాల యంలో గ్రీన్ గ్రాడ్యుయేషన్ సెర్మనని నిర్వహిస్తున్నాము . ఈ కార్యక్ర మంలోభాగంగా కళాశాలలోని మొదటి సంవత్సరం విద్యార్థి ఒక మొక్కను నాటారు. ముఖ్యంగా కొబ్బరి ( ఇరవై రకాలు) మొక్కలను నాటారు. ఇందులో భాగంగా ప్రతి ఒక్క విద్యార్థి నాలుగ సంవత్సరాల వ్యవధిలో ఆ మొక్కను పోషించి పెంచాల్సిన భాధ్యతను స్వీకరిస్తారు. ఈ సందర్భంగా కళాశాల అసోసియేట్ డీన్ డా. జె. హేమంతకుమార్ మాట్లా డుతూ ప్రతి ఒక్క విద్యార్థి పర్యావరణ హితంగా ఆలోచించాలని, తమ నాటే మొక్కను ఒక మంచి అనుభూతిగా మార్చుకోవాలని, విద్యార్థులు ఈ కార్యక్రమాన్నంలో ఆసక్తిగా పాల్గొనాలని సూచించారు.ఇందులో బాగంగా డా.పి. నీలిమ మాట్లాడుతూ కొబ్బరి మొక్కల రకాలు వాటి లక్షణాలు గురించి వివరించారు. ఇది ఎంతో గొప్ప అవకాశం అని తెలిపారు. మొక్కలను పెంచడంలో తీసుకోవాలసిన జాగ్రత్తలు చెప్పారు

# ఇల్లు కూల్చేసిన పేదలకు న్యాయం చేయాలి : సిపిఐ నిరసన దీక్ష



**అశ్వారావుపేట టౌన్ సూర్య (మేజర్ న్యూస్)**
ఆదివారం అర్ధరాత్రి నిర్దాక్షిణ్యంగా ఇల్లు కూల్చేసిన నిరుపేదలకు న్యాయం చేయాలంటూ అశ్వరావుపేట తాసిల్దార్ కార్యాలయం ముందు సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి సయ్యద్ సలీం ఆధ్వర్యంలో నిరసన దీక్ష చేపట్టారు. ఆయన మాట్లాడుతూ గత 5,6 సంవత్సరాలుగా పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన 210 కుటుంబాల ప్రజలు ప్రభుత్వ భూమిలో గుడిసెలు నిర్మించుకొని జీవనాన్ని కొనసాగిస్తూ వస్తున్నారు, వారి ఇళ్ళను ఆదివారం అర్ధరాత్రి ఎటువంటి సమాచారం లేకుండా రెవెన్యూ, పోలీసు అధికారులు నిర్దాక్షిణ్యంగా కూల్చివేయడం జరిగింది, వారికి న్యాయం జరిగే వరకు ఈ నిరసన దీక్షను కొనసాగిస్తామని ఆయన అన్నారు. అదేవిధంగా కెమిలయిడ్స్, గోకరాజు రంగరాజు, భూస్వాము లకు కట్టబెట్టిన వందల ఎకరాల ప్రభుత్వ భూముల సంగతి ఏమిటి అన్నారు. ఈ కార్యక్రమానికి సిపిఎం జిల్లా నాయకులు బుడితి చిరంజీవి, తుడుం దెబ్బ జిల్లా నాయకులు రవి సంఘీభావం తెలియజేశారు. వారు కూడా ఈ పోరాటంలో సిపిఐ తో కలిసి ప్రయాణం చేస్తామని తెలియజే శారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు, ప్రజా సంఘాల నాయకులు,దౌర్జన్యంగా ఇల్లు కూల్చేసిన పేద బడుగు బలహీన వర్గాల ప్రజలందరూ పాల్గొన్నారు.

# కొడుకా... బతకనివ్వు"

- నా కొడుకు నన్ను చంపుదామని చూస్తున్నాడు
- అయ్యా ఎస్పీ, కలెక్టర్ సార్ న్యాయం చేయండి. ఓ వృద్ధతల్లి ఆవేదన




**పాల్వంచ సూర్య (మేజర్ న్యూస్)**
తన చిన్న కొడుకు, కోడలు, కోడలి అన్నయ్య అతని బౌన్సర్లు నుండి తనకు ప్రాణహాని ఉందని, తన ప్రాణాలను కాపాడాలని ఓ వృద్ధ తల్లి ప్రభుత్వాన్ని కోరుతూ మంగళ వారం పాల్వంచ ప్రెస్ క్లబ్లో నిర్వ హించిన విలేకర్ల సమావేశంలో కన్నీటి పర్యంతం అయింది. బాధి తురాలు ఎండి ముంతాజ్ బేగం (74) కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.... పాల్వంచ మండలం బసవతార కాలనీలో ఎం.డి ముంతాజ్ బేగం తన భర్త ఎం.డి. ఫయాజుద్దీన్ ఖాన్ చే నిర్మించబడిన ఇంటిలో (నెం: 4-124/3) ఒంటరిగా నివాసం ఉంటున్నానని, తనకు బీపీ, షుగర్, థైరాయిడ్, హార్ట ప్రాబ్లం వంటి అనేక అనారోగ్య రుగ్మతలతో సత మతమవుతూ వయోభారంతో సమస్యలు ఎదుర్కొంటున్నానని ముంతాజ్ బేగం తెలిపారు. తనకు నలుగురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నట్లు, వారందరూ వేర్వేరు ప్రాంతాల్లో నివాసాలు ఉంటున్నట్లు తెలిపారు. తన భర్త ఫయాజుద్దీన్ బ్రతికుండగా తమ ఇంటిని తన అనంతరం తాను (ముంతాజ్ బేగం) ఉండే విధంగా, ఆమె అనంతరం పిల్లలందరూ సమానంగా పంచుకోవాలని రిజిస్టర్ వీలునామా చేయించినట్లు తెలిపారు. తన భర్త ఫయాజుద్దీన్ గత సంవత్సరం మృతి చెందారని, తన ఇంటి పైభాగంలో చిన్న కుమారుడు ఎం.డి. రహమత్ ఖాన్ గతంలో ఉండేవాడని, గత రెండు సంవత్సరాల క్రితం అతను ఇంటి నుండి వెళ్లి బయట వేరేగా ఉంటు న్నాడన్నారు. చిన్న కుమారుడు ఎం.డి. రహమత్ ఖాన్ తరచూ అతని భార్య గులాబ్ షాతో పాటు అతని బావమరిది రియల్ ఎస్టేట్ వ్యాపారి ఇమ్రాన్, అతని బౌన్సర్లను మరియు భార్య తరపున బంధువులను తన వెంట ఇంటికి తీసుకుని వచ్చి తనపై దౌర్జన్యం, జులుం ప్రదర్శిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నట్లు తెలిపారు. ఆస్తి మొత్తం తనకు రాసివ్వాలని బెదిరిస్తూ వేధి స్తున్నాడని, తనను చంపుతానని తీవ్రంగా ఇబ్బందులకు గురిచేస్తూ, తనపై మరియు మిగతా కుటుంబ సభ్యులపై తన భార్య ద్వారా పాల్వంచ రూరల్ పోలీస్ స్టేషన్ లో తప్పుడు కేసులు పెట్టించి వేధి స్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే విషయంపై గత నెల 12న తన ఇంటిమీదకు భార్య తరపున బంధువులు, బౌన్సర్లు తీసుకుని వచ్చి ఇంట్లో ఉన్న తనను దుర్భాష లాడుతూ చంపుతానని హల్చల్ చేశారని తెలిపారు. ఇంట్లోని సీసీటీవీ మెమరీ కార్డు ఎత్తుకుని వెళ్లిపోయాడన్నారు. ఆనాడు జరిగిన సంఘటనను రూరల్ ఎస్సై కి తన పెద్ద కుమారుడు తెలపగా, పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని గొడవకు సంబంధించిన ఆధారాలు తీసుకున్నారని, అయిన ప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని వాపోయారు. తన కుమారుడు ఎం.డి. రహమత్ ఖాన్, అతని భార్య తరపున బంధువులతో తనకు ప్రాణహాని ఉందని తెలిపారు. ప్రభుత్వం స్పందించి వృద్ధురాలైన తనకు రక్షణ కల్పించి న్యాయం చేయాలని ఈ సందర్భంగా ఆమె జిల్లా కలెక్టర్, ఎస్పీని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో బాధితు రాలతో పాటు కుటుంబ సభ్యులు యండి. షఫీ ఖాన్, సాబీర్ ఖాన్, అఫ్రోజ్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ మత్తు పానీయాలపై
# విద్యార్థులకు అవగాహన

**ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)**
నిషా ముక్త్ భారత్ అభియాన్ కార్య క్రమంలో భాగంగా మండల కేంద్రంలోని జడ్.పి.హెచ్.ఎస్ వి ద్యార్థులకు డ్రగ్స్, మత్తు పానీ యాలు, వంటి వాటి వల్ల కలిగే దుష్ప్రభవాలు గురించి డాక్టర్ వైద్యాధికారి రేవంత్ విద్యార్థులకు వివరంగా వివరించారు.తదనం తరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిం చారు. ఈ కార్యక్రమంలో ఎంపీ



డీవో శ్రీనివాస్, ఎంఈఓ కొమరం శాంతారావు, ఉపాధ్యాయులు వీర న్న, వైద్య సిబ్బంది ఇన్చార్జి సూప ర్వైజర్ నరేష్, ఏఎన్ఎం సుగుణ, డిఈఓ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# 15వేల మందితో ఎర్రదండు కవాతు జయప్రదం చేయండి

**సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రేసు ఎల్లయ్య**
**ఆళ్లపల్లి సూర్య మేజర్ న్యూస్**
భారత కమ్యూనిస్టు పార్టీ జనసేవ దళ్ శిక్షణ శిబిరం ఆళ్లపల్లి మండలంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతి థిగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రేసు ఎల్లయ్య హాజరై మాట్లాడుతూ... భారత కమ్యూనిస్టు పార్టీ వందల సంబరాల సభ ఖమ్మం నడిబొడ్డున నిర్వహిస్తున్నారని ఈ కార్యక్రమానికి 10 లక్షల మంది దేశం మన మూలన నుంచి కార్యకర్తల హాజరవుతారని 40 దేశాల నుంచి ప్రతినిధులు వస్తారని ఈ సందర్భంగా 15వేల మంది జనసేన కార్యకర్తలతో మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా ఈ దేశంలో సోషలిజ స్థాపన కోసం ఎర్ర దళం కవాత్నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమంలో యువత చైతన్యవంతంగా పాల్గొని ఎంతోమంది అమరవీరుల సాక్షిగా ఎరుపెక్కిన ఆ ఎర్రజెండా అమర వీరులను స్మరించుకుంటూ ముందుకు సాగాలని ఆయన అన్నారు. తదనంతరం జనసేవ రాష్ట్ర ఇన్స్పెక్టర్ మద్దోజు శ్రావణ్ కుమార్ పాల్గొని విజయవంతంగా శిక్షణ ఇచ్చారు.



ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కొమరం హనుమంతరావు,జిల్లా సమితి సభ్యులు గొగ్గెల కృష్ణ,మండల సహాయ కార్యదర్శులు నరెడ్ల రాంబాబు,వజ్జపగడయ్య, ఎస్.కె రహీం, మండల నాయకులు దీకొండ మల్లేష్, గుంతోజు శివ, మద్దెల వెంకటేశ్వర్లు,నరెడ్ల శివ, కందిమల్ల రాజు, కుంట సహదేవ్ గొగ్గెల లక్ష్మి తాళ్లపల్లి వినయ్, ముజీబ్,పూనెం లక్ష్మీనారాయణ,వజ్జ శేఖర్, తాళ్లపల్లి సాయన్న, శ్రీను వజ్జ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ వందేళ్ల సంబరాలకు మహిళా సమైక్య నాయకురాళ్ళ విరాళం

- శత వసంతోత్సవాలను జయప్రదం చేద్దాం
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా

**కొత్తగూడెం , సూర్య (మేజర్ న్యూస్)**
డిసెంబర్ 26న ఖమ్మం నగరంలో సిపిఐ శతవసంతల ముగింపు సందర్బంగా జరిగే బహిరంగ సభ, ఉత్సావాల జయప్రదం కోసం అన్ని వర్గాల నుంచి సంపూర్ణ సహకారం అందుతోంది. ఉత్సావాల జయప్ర దానికి మేము సైతం అంటూ మహిళా సమైక్య నాయకురాళ్లు దేవర్ల రాజమ్మ, దేవర్ల ఓదెమ్మ సిపిఐ జిల్లా పార్టీ కార్యాలయం వద్ద సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషాకు విరాళం అందించారు. ఈ సందర్బంగా సాబీర్ పాషా మాట్లాడుతూ కార్మికులు, శ్రామికులు, కర్షకులు, పేదవర్గాల తరపున పోరాటం చేసేది ఎర్ర జెండానేని, వందేళ్లుగా ఎర్ర జెండాను మోస్తూ తమ సమస్యల పరిస్కారంకోసం అలుపెరగని పోరాటాలు చేస్తున్నారన్నారు. సిపిఐ వందేళ్ల ఉత్సావాల సందర్బంగా ఖమ్మంలో ఐదు లక్షల మందితో జరిగే బహిరంగ సభ,



ఉత్సావాలను సంఘటిత, అసంఘటిత రంగ కార్మికులు కదలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కంచర్ల జమలయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు సలిగంటి శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ పోలోజు సత్యనారాయణ చారి, సిపిఐ సీనియర్ నాయకులు దున్నపోతుల రాజా రామ్ తదితరులు పాల్గొన్నారు.

# శతవసంతాల వేడుకలతో సిపిఐకు పూర్వ వైభవం

- శతవసంతాల ముగింపు వేడుకలకు వేలాదిమంది జనసేవాదళ్ కార్యకర్తలను సిద్ధం చేస్తున్నాం.
- విపత్కర పరిస్థితిలో ప్రజలకు అండగా నిలిచేందుకు 'జనసేవా దళం
- సామాజిక సేవా కార్యక్రమాల్లో జనసేవాదళ్ భాగస్వామ్యం కావాలి.
- భద్రాద్రి జిల్లా నుంచి మూడు వేలమంది ఎర్ర సైనికులను సిద్ధం చేస్తున్నాం.
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని.
- పాల్వంచలో జనసేవాదళ్ శిక్షణా శిబిరాన్ని ప్రారంభించిన కూనంనేని.



**పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్)**
సిపిఐ శతవసంతాల వేడుకలతో పూర్వ వైభవం రానున్నదని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. మంగళవారం పట్టణ పరిధిలోని కాల్వ భాస్కర్ మామిడి తోటలో ఏర్పాటు చేసిన జనసేవాదళ్ శిక్షణా శిబిరాన్ని ఆయన ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విపత్కర పరిస్థితిలో ప్రజలకు అండగా నిలిచేందుకు 'జనసేవాదళ్' కార్యకర్తలను 80దశకం లోనే సీపీఐ అగ్రనేత చండ్ర రాజేశ్వరరావు ఏర్పాటు చేశారు అని, సంక్షోభ సమయంలో విపత్కర పరిస్థితుల్లో, సామాజిక సేవా కార్యక్ర మాల్లో జనసేన సభ్యులు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. వందేళ్ళగా జనం గుండెల్లో సిపిఐది మహోన్నత స్థానం అని, ప్రజా ఉద్యమాలే సీపీఐకి ఆయుధమని, మనిషిని మనిషి దోపిడి చేయని సమ సమాజ నిర్మాణంకోసం ఆవిర్భవించిన సిపిఐ నాటి నుంచి నేటివరకు ప్రజలను చైతన్యవంతులుగా తీర్చిదిద్దుదూ ప్రశ్నించే తత్వాన్ని నేర్పిందని అన్నారు. 100ఏండ్ల సుధిర్ఘ ప్రస్తానంలో సిపిఐ నిర్వహించిన పోరాటాలు, ఉద్యమాలతో ప్రజలకు, కార్మికవర్గానికి అనేక హక్కులు, సౌకర్యాలు సాధించి పెట్టిట్టామని, ఎందరో అమరవీరులు నేలకొరిగారని, మరెందరో ప్రజలకోసం తమ జీవితాలను త్యాగం చేశారని వారి ఆశయాలను సాధించేందుకు పార్టీ శ్రేణులు అనునిత్యం శ్రమించాలని కోరారు. డిసెంబర్ 26న ఖమ్మం నగరంలో లక్షలాది మందితో జరగనున్న సిపిఐ శత వసంతాల ముగింపు వేడుకల భారీ బహిరంగ సభ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా వేలాదిమంది యువతి యువకులను జనసేన శిక్షణ శిబిరాలను ఏర్పాటు చేసి బహిరంగ సభకు సిద్ధం చేస్తున్నట్లు ఈ నేపథ్యంలోనే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా 10 శిబిరాలను ఏర్పాటు చేసి మూడు వేల మంది జన సేవాదళ్ వాలంటీర్లతో బహిరంగ సభ ప్రదర్శనలో కదం తొక్కించబోతున్నామని తెలిపారు.ఈ కార్యక్ర మంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం జిల్లా కార్యవర్గ సభ్యులు వీసంశెట్టి పూర్ణ చంద్రరావ, ఉప్పుశెట్టి రాహుల్, జిల్లా సమితి సభ్యులు అన్నారపు వెంక టేశ్వర్లు, నిమ్మల రాంబాబు, ఇట్టి వెంకట్రావు, సప్క నాగేశ్వరరావు పద్మజ, వరక అజిత్, నాయకులు నరహరి నాగేశ్వరరావు, వై ఎస్ గిరి, వేములపల్లి శ్రీను, మోహన్, ఎస్ కే గౌస్ పాషా, సుజన్, శ్రీను, కృష్ణ, శంకర్, సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

# సౌదీ అరేబియా రోడ్డు ప్రమాదం కలచి వేసింది

-సజీవ దహనం దురదృష్టకరం
-రాష్ట్ర మైనారిటీ నాయకులు డా. నయీమ్ ఖురేషి.



**లక్ష్మీదేవి పల్లి సూర్య (మేజర్ న్యూస్)**

సౌదీ అరేబియాలో సోమవారం తెల్లవారు జామున జరిగిన బస్సు ఘోర రోడ్డు ప్రమాదం దురదృష్టకరమని దాదాపు 42 మంది దహనమై మృతి చెందటం తనను కలచివేసిందని రాష్ట్ర మైనారిటీ నాయకులు డాక్టర్ నయీమ్ ఖురేషి ఆవేదన వ్యక్తం చేశారు. సౌదీ అరేబియా ఉమ్రా, పవిత్ర మక్కా యాత్ర ముగించుకొని మదీనా బయలుదేరి చేరుకునే సమయంలో ఆయిల్ ట్యాంకర్ ను బస్సు ఢీ కొట్టి ఈ దుర్ఘటన జరిగిందని ఇందులో తెలంగాణ వాసులు ముఖ్యంగా హైద రాబాద్ ఒకే కుటుంబానికి చెందిన 17 మంది సజీవ దహనం చాలా బాధాకరమని నయీమ్ ఖురేషి ఆవేదన వ్యక్తం చేస్తూ వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. సౌదీ మరియు తెలంగాణ ప్రభుత్వాలు చనిపోయిన కుటుంబా లను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.





# సేవాతత్పరుడు వెనిగళ్ళ రవి కుమార్

- ఘనంగా చేతన గ్లోబల్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడి పుట్టినరోజు వేడుకలు
- పేద పిల్లలకు పాదరక్షలు పంపిణీ చేసిన రూప్లా నాయక్

**లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్ )**

సేవాతత్పరుడు, స్నేహశీలి వెనిగళ్ళ రవి కుమార్ అని సామాజిక కార్యకర్త రూప్లా నాయక్ అన్నారు. చేతన ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు వెనిగళ్ళ రవి కుమార్ పుట్టినరోజును పురస్కరించుకొని మంగ ళవారం రూప్లా నాయక్ ఆధ్వర్యంలో రేగళ్ల పరిధిలోని క్రాంతి నగర్, గంగమ్మ కాలనీ లో ఆయన మిత్ర బృంద సభ్యులతో కలిసి 200 మంది పేద పిల్లలకు సుమారు రూ 12వేల విలువైన పాదరక్షలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం కొత్తపేట గంధంపల్లికి చెందిన వెనిగళ్ల రవి, రేణుక దంపతులు చేతన ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేయడం గురించి అందరికి తెలుసన్నారు. సేవా కార్యక్రమాలపై అభిరుచి ఉన్న వెనిగళ్ల రవి దంపతులు పుట్టిన గడ్డ రుణం తీర్చుకోవ దంతో పాటు సేవా భావాన్ని చాటాలన్న లక్ష్యంతో 2016 డిసెంబర్ 24న చేతన ఫౌండేషన్ పేరిట సేవలు ప్రారంభించారని, నాటి నుండి నేటి వరకు నిస్వార్థ సేవే ఏకైక లక్ష్యం నినాదంతో సంస్థ కార్యకలాపాలు కొనసాగిస్తు జాతి, కులం, మతం, రాజకీయ నేపథ్యంతో సంబంధం లేకుండా కేవలం సమాజ సేవ చేస్తు న్న చేతన ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు వెనిగళ్ళ రవికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.



# దేవాలయ పునర్నిర్మాణానికి విరాళం అందజేసిన కోనేరు పూర్ణచంద్రరావు

**కొత్తగూడెం సూర్య (మేజర్ న్యూస్)**

పట్టణ పరిధిలోని శ్రీ పాండురంగ భజన మందిరం కొత్తగూడెం శ్రీ పర్వత వర్ధని రామలింగేశ్వర స్వామి వారి దేవాలయం పునర్ని ర్మాణమునకు స్వర్గీయ కోనేరు నాగేశ్వరరావు కుమారులు కోనేరు పూర్ణచందర్ రావు లక్ష్మి పద్మావతి దంపతులు భక్తితో రూ 100116/- అక్షరాల ఒక లక్ష నూట పదహారు రూపాయలు సమ ర్పించారు. వారికి వారి కుటుంబ మునకు పరమేశ్వరుడు ఆయురా రోగ్య భోగభాగ్యాలు ప్రసాదించా లని ఇంకా ఉన్నత పదవులు అలం కరించాలని స్వామివారిని అమ్మవా రిని కోరారు.

# సాదా బైనామా దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)**

రాష్ట్ర ప్రభుత్వం సాదా బైనామా ద్వారా దరఖాస్తు చేసుకున్న ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు దరావత్తు. సురేష్ నాయక్ మంగళ వారం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నో ఏళ్లుగా పట్టాదారు ,హక్కులు లేని రైతులు ప్రభుత్వ పిలుపు మేరకు ,నమ్మకంతో సాదా బైనామా దరఖాస్తులు సమర్పించినా, ఇప్పటి వరకు అవి పెండింగ్‌లో ఉంచడం, ప్రజలను మోసం చేయడమేనని అన్నారు. చాలా మంది గిరిజనులు,చిన్న రైతులు దశాబ్దాలుగా సాగుచే స్తున్న భూములకు ,పూర్వ పట్టాలు లేకపో యినా, సాదా బైనామా ద్వారా దరఖాస్తు చేసిన తర్వాత కూడా, వారికి న్యాయం జరగకపో వడం వల్ల ,తీవ్రమైన సమస్యలు ఎదుర్కొంటు న్నారన్నారు. ఈ కారణంగా అనేక కుటుంబాలు భూములపై సాగు రుణాలు, పంటలు, భూమి రక్షణ పథకాల ప్రయోజనాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కొం తమంది లబ్దిదారుల దరఖాస్తులు అధికారులు ఉద్దేశపూర్వకంగా నిలిపివేయడం, పంచనా మాలు పూర్తయినా పట్టాలు జారీ చేయకపో వడం వంటి అవకతవకలపై విచారణ జరిపించి, న్యాయం చేయాలని ఆయన ప్రభు త్వానికి విజ్ఞప్తి చేశారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యలపై దృష్టి సారించి, సాదా బైనామా దరఖాస్తులను జిల్లా స్థాయిలో ప్రత్యేక గ్రామ సమీక్షా శిబిరాలు ఏర్పాటు చేసి తక్షణం పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో సేవాలాల్ సేన ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ధర్నాలు, ఆందో ళనలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. గిరిజనులు, చిన్న రైతులు, దళితులు భూమి హక్కు కోసం ఎదురుచూస్తున్న ఈ పరిస్థితిలో ప్రభుత్వం మౌనం పాటించడం ప్రజా మోసమ న్నారు. ఈ కార్యక్రమంలో సేవలాల్ సేన జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడియా వెంకటేష్ నాయక్, జిల్లా ప్రచార కార్యదర్శి జే లాలునా యక్ ,నాగరాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# కవులు సమాజ సంపదతో సమానం

- కవిగా రాణించాలంటే అన్ని రంగాల్లో పట్టుండాలి
- గ్రంథాలయా భివృద్ధికి కృషి
- ఎంఎల్ఏ కూనంనేని సాంబశివ రావు

**కొత్తగూడెం, సూర్య(మేజర్ న్యూస్)**

కవులు, కళాకారులు ఈ సమాజ సంపదతో సమాన మని, అలాంటి వారు ప్రపంచంలోని అన్ని రంగాలపై విషయ పరిజ్ఞానాన్ని పెంపొందించు కోవాలని, ఉప్పుడే కవులుగా రాణించగలరని ఎంఎల్ ఏ కూనంనేని సాంబశివ రావు అన్నారు. 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా మంగళవారం కవి సమ్మేళ నాన్ని నిర్వహించారు. జిల్లా కేంద్ర గ్రంథాలయ ఆవర ణలో చైర్మన్ పసుపులేటి వీరబాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యాతిథిగా హాజరైన ఎంఎల్ మాట్లాడుతూ ఓ కవి కలం నుండి జాలువారే ప్రతీ సిరా చుక్క వేయి మెదళ్లను కదలించగలిగే శక్తిగా ఉండాలని, బడబాగ్నిని రగిలించే అక్షరానికి అంతటి మహత్తర శక్తి ఉంటుందని చెప్పారు. ఉపాధ్యాయులు కూడా కవులుగా ఉండటం ఎంతో అదృష్టమని, మీరు రాసే కవితలు, రచనలు రాబోయే రోజుల్లో చక్కటి ప్రాచుర్యాన్ని పొందాలని ఆకాంక్షించారు. తనకు పుస్తక పఠనం అంటే ఎంతో ఇష్టమని, అనేక మంది కవులు, రచయితలు రాసిన పుస్తకాలను చదివినట్లు చెప్పారు. విద్యార్థులు పుస్తక పఠనం పై మక్కువ పెంచుకోవాలని, పరిజ్ఞానాన్ని పెంచుకునేందుకు పుస్త కాలతో దోస్తీ చేస్తే మేలు జరుగుతుందని చెప్పారు. ఇంత ఘనంగా గ్రంథాలయవారోత్సవాలు నిర్వహిం చడం అభినందనీయం అని, గ్రంథాలయానికి కావాల్సిన అన్ని రకాల సదుపాయాలు ఏర్పాటు చేసి గ్రంథాలయాభివృద్ధికి కృషి చేయనున్నట్లు తెలిపారు.



అనంతరం ఎమ్మెల్యే కవులను సన్మానించారు. ముందుగా పలు పాఠశాలలకు చెందిన విద్యార్థినీ, విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ కార్యదర్శి కరుణకుమారి, ఎంపిడిఓ కార్యాలయ ఉద్యోగి అసోసియేట్ అధ్యక్షు రాలు కె అంబిక, గ్రంథపాలకురాలు గుమ్మడి మణి మృదుల, మధుబాబు, వాణి, సిబ్బంది, పాఠకులు తది తరులు పాల్గొన్నారు.

## నేడు ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ఫ్రెషర్స్ డే

**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్):**
మండల కేంద్రమైన టేకులపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నేడుఉదయం 10 గటలకు ఫ్రెషర్స్ డే నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ బి.సులోచన రాణి మంగళవారం తెలిపారు. కళాశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థి హాజరు కావాలని సూచించారు. ఈ కార్యక్రమానికి పలు హాజర వుతారని తెలిపారు.

### దేవాలయ పునర్నిర్మాణానికి విరాళం

## అందజేసిన కోనేరు పూర్ణచంద్రరావు

**కొత్తగూడెం సూర్య (మేజర్ న్యూస్)**
పట్టణ పరిధిలోని శ్రీ పాండురంగ భజన మందిరం కొత్తగూడెం శ్రీ పర్వత వర్ధని రామలింగేశ్వర స్వామి వారి దేవాలయం పునర్నిర్మాణమునకు స్వర్గీయ కోనేరు నాగేశ్వరరావు కుమారులు కోనేరు పూర్ణచందర్ రావు లక్ష్మి పద్మావతి దంపతులు భక్తితో రూ 100116/- అక్షరాల ఒక లక్ష నూట పదహారు రూపాయలు సమర్పించారు. వారికి వారి కుటుంబమునకు పరమేశ్వరుడు ఆయురారోగ్య భోగభాగ్యాలు ప్రసాదించాలని ఇంకా ఉన్నత పదవులు అలంకరించాలని స్వామివారిని అమ్మవారిని కోరారు.

### జయశంకర్ గ్రౌండ్, రామవరం కమ్యూనిటీ హాల్ నందు

# మెరుగైన వసతులు కల్పించాలి

**ఏరియా జి.ఎం ను కలిసిన ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్**
**కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్)**
కొత్తగూడెం ఏరియాలోని రుద్రంపూర్ జయశంకర్ గ్రౌండ్ నందు రామవరం కమ్యూనిటీ హాల్ నందు మెరుగైన వసతులు కల్పించాలని ఉద్యోగులు ఉద్యోగుల కుటుంబ సభ్యులు కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి. రజాక్ ను కోరడమైనది, రజాక్ కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ శాలెం రాజును కలిసి రుద్రంపూర్ జయశంకర్ గ్రౌండ్ నందు వాకింగ్ ట్రాక్, మరియు వెహికల్స్ పార్కింగ్ కోసం స్థలం ఏర్పాటు చేయాలని, కొత్తగూడెం ఏరియాలో కోల్ ఇండియా లెవెల్ కబడ్డీ పోటీలు నిర్వహించనున్న సందర్భంగా రన్నింగు ట్రాక్, ఆటలు వీక్షించడానికి గ్యాలరీలు ఏర్పాటు చేయాలని, అదే విధంగారామవరం కమ్యూనిటీ హాల్ నందు బోరింగ్ కు పంపు మోటార్ బిగించాలని, కమ్యూనిటీ హాల్ నందు ఏ/సీలు బిగించాలి, అలాగే పార్కింగ్ స్థలంలో చుట్టూ గోడలపై, సోలార్ మెష్ ఏర్పాటు చేయాలి, కమ్యూనిటీ హాల్ ఓపెన్ స్టేజ్ ఎదురుగా ఉన్న స్థలంలో లెవెల్ చేయించి ఫ్లోరింగ్ చేయాలని, కోతుల బెడద ఎక్కువ ఉన్నందున కమ్యూనిటీ హాల్ చుట్టూ ఉన్న గోడలపై సోలార్ మెష్ ఏర్పాటు చేయాలి, వాష్ బేసిన్ ఏరియాలో ఐరన్ గ్రిల్ ఏర్పాటు చేయాలి, ఎందుకంటే కోతులు రావడానికి



అవకాశం ఎక్కువ ఉంది, కమ్యూనిటీ హాల్ ఎంట్రన్స్ నందు రెండవ గేట్ ఏర్పాటు చేయాలి, ఆవులు జంతువులు రాకుండా క్యాటిల్ గార్డ్ ఏర్పాటు చేయాలి, కిచెన్ పక్కన స్టోర్ రూమ్ ఏర్పాటు చేయాలి, డైనింగ్ మరియు కిచెన్ మధ్యలో చిన్న బిట్టు ఫ్లోరింగ్ చేయించాలి, స్టేజ్ ముందు రెండు లైటింగ్ కొరకు టవర్స్ ఏర్పాటు చేయాలి, కొత్తగూడెం ఏరియాలో చుట్టుపక్కల ఉన్న కార్మిక కుటుంబాలు కోరుచున్నారు, కొత్తగూడెం ఏరియా ఐఎన్టియుసి ట్రేడ్ యూనియన్ ద్వారా పైన తెలిపిన పనులను త్వరగా పూర్తి చేయించాలని కోరడమైనది.







# నషా ముక్త్ భారత్ అభియాన్ అవగాహనా

**సుజాతనగర్ సూర్య (మేజర్ న్యూస్)**
మాదకద్రవ్యాల వినియోగం మరియు అక్రమ రవాణాకు వ్యతిరేకంగా స్థాపించిన నషా ముక్త్ భారత్ అభియాన్ ప్రారంభించి ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారిణి స్వర్ణలత లేనినా ఆధ్వర్యంలో అబ్దుల్ కలాం ఇంజనీరింగ్ కాలేజ్ నందు అవగాహన కార్యక్రమం మరియు ప్రతిజ్ఞ నిర్వహించడం జరిగింది ముఖ్యఅతిథిగా విచ్చేసిన అడిషనల్ కలెక్టర్ డి వేణుగోపాల్ పోస్టర్ ఆవిష్కరించి ప్రతిజ్ఞలో పాల్గొనడం జరిగింది. యువత ఎక్కువగా డ్రగ్స్ బారిన పడుతున్నారని, డ్రగ్స్ అమ్మేవారు చాక్లెట్లు, ఐస్ క్రీం, బిస్కెట్స్ లో డ్రగ్స్ కలిపి అమ్మడం వల్ల యువత వాటిని తీసుకొని మత్తుకు బానిస అవుతున్నారని, డ్రగ్స్ అమ్మడం, కొనడం, అక్రమ రవాణా చేసిన మరియు అక్రమ రవాణా చేసే వారికి సహకరించిన కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా సంక్షేమ అధికారిణి స్వర్ణలత లేనినా లేనినా మాట్లాడుతూ ఎవరైనా డ్రగ్స్ సేవించిన, రవాణా చేసిన అధికారులకు తెలియచేయాలని, టీజీ నాబ్ 1908, హెల్ప్ లైన్ 14446, పోలీస్. 100 నంబర్లకు కాల్ చేయాలని, డ్రగ్స్ బానిస అయిన వారికి తిరిగి సాధారణ స్థితికి తీసుకురావడానికి భద్రాచలం నందు దక్షత డి అడిక్షన్ సెంటర్ నిర్వహిస్తున్నామని, అందరూ ఈ డ్రగ్స్ మహమ్మారిని తరిమి కొట్టి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను డ్రగ్ ఫ్రీ జిల్లాగా మార్చడానికి అందరూ కృషి చేయాలని, ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిడిపిఓ పద్మ శ్రీ, అబ్దుల్ కలాం ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ దయాకర్ , రమేష్,శ్రీకాంత్, కళాజాత బృందం సభ్యులు స్నేహా, వెంకటేష్, బాలు, కార్యాలయ సిబ్బంది వర ప్రసాద్, నరేష్, ప్రవీణ్, రవి, సూపర్వైజర్స్, కళాశాల సిబ్బంది , విద్యార్థులు పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో గుర్తింపు సంఘాలు విఫలం

**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్):**
సింగరేణి యాజమాన్యం అనుసరిస్తున్న కార్మికవ్యతిరేక విధానాలతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీల అమలు చేయించడం లో ,సమస్యలను పరిష్కరించ డంలో గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు ఏఐటియుసి,ఐఎన్ టి యు సి సంఘాలు విఫలం అయ్యారని,జిఎల్ బికెవిస్.ఐఎఫ్ టియు ప్రధానకార్య దర్శి జే.సీతారామయ్య మంగళవారం అన్నారు. సింగరేణి కొత్తబావులు లేవని ,ఉన్న గనులను అమ్మకానికి పెట్టారని ,ఇప్పుడు 42 వేల పర్మినెంట్,35 వేల కాంట్రాక్టు కార్మికుల జీవితాన్ని ,మంట గలుపుతూ లాభాలతోనే దుస్తు న్న సింగరేణి ,మనుగడ ప్రమాదంగా మారిందని, సింగరేణి తల్లిని బ్రతికించు కోవాలని ,ఇదే గెలిచిన సంఘాలకు ప్రధాన బాధ్యతని సింగరేణి పరిరక్షణఉద్యమంలో డిమాండ్ చేశారు. టేకులపల్లి మండలంలోని కోయగూడెంఒసికార్మికులను కలిసి ఆయన మాట్లాడారు.2023 డిసెంబర్ ఎన్నికల సందర్భంగా ఏఐటియుసి,ఐఎన్ టియుసి ఇచ్చినహామీలను గుర్తుచేశారు. గుర్తింపు,ప్రాతినిధ్య సంఘాలు గా 2ఏండ్లు గడుస్తున్నా ,హామీలను ఎందుకు అమలు చేయలేకపోయాని ప్రశ్నించారు. అనేక అంశాలపై చైర్మన్ ,పా వద్ద జరిగిన ఒప్పందాల అమలు కు, సర్కులర్ ఇవ్వలేదని ,12.9.25న గుర్తింపు సంఘం ఏఐటియుసి ప్రకటించిన విషయం గమనిస్తే ,గుర్తింపు సంఘం యాజమాన్యాన్ని కట్టడిచేయలేకపోతుందని తేట తెల్లం అవుతుందన్నారు.కొత్తబావులు,గనులఅమ్మకాలకువ్యతిరేకంగా,ఆదాయపన్నురద్దు,మెడికల్ బోర్డు,మారుపేర్ల సమస్య, సొంతింటి పథకం,కాంట్రాక్టుకార్మికులకు హెచ్ పి సి.వేతనాలు,ఆపరేటర్లకు ప్రమోషన్స్,14 డిమాండ్లపై చైర్మెన్,డైరెక్టర్ పా వద్ద ఒప్పందం జరిగింద ని, వాటి అమలుకుసర్కులర్ ఇవ్వలేదని, ఏఐటియుసి అంటున్నది నిజమే అయితే, సమస్యల పరిష్కారానికి అన్ని యూనియన్ లను కలుపుకొని ,యాజమాన్యంపై ఒత్తిడి చేసేందుకు పూనుకో వడంలే దన్నారు. ఈనె 20న గోదావరిఖనిలో ఐక్య సమావేశంలో, బొగ్గుబావులను అమ్మకాల కు పెడితే,సింగరేణికిబతుకు లేదని, వేలంపాటలో 10బావులు వస్తాయని మాట్లాడుతున్న చైర్మెన్, నైని బ్లాక్ (ఒడిస్సా)లో సింగరేణి ఉద్యోగులు ఎందరున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు.ఇప్పటికే లాభాల్లో నడుస్తున్నసింగరేణికిచెందిన, కొయగూడెం.3, సత్తుపల్లి.3, తాడిచర్ల.2లాంటి బ్లాకు లను ప్రైవేటు సంస్థలకు అప్పగించే చర్యలను ప్రతిఘటించకుంటే ,సింగరేణికి మరణశాసనం రాసినట్లేనని గుర్తించి ,సింగరేణి పరిరక్షణకు20న గోదావరిఖనిలో జరిగే ఐక్యసమావేశంకు ఏఐటీయూసీ,ఐఎన్టీయూసీలు తమ బాధ్యతగా హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు.

